1
నవతెలంగాణ
మెదక్
గురువారం | 25 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యార్థుల విజయకేతనం

- ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు
- నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాబోధన
- అకాడమిక్ డీన్, ప్రిన్సిపల్ వి.ప్రేమ్ కుమార్, ఇష్టా విద్యా సంస్థల డైరెక్టర్ వినోద్ కుమార్



నవతెలంగాణ - పటాన్ చెరు

నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాబోధన - విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యనందిచటమే ఇష్టా విద్యాసంస్థల ప్రత్యేకత అని ఆఆ సంస్థల డైరెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థ (పటేల్ గూడ - పటాన్ చెరు) బ్రాంచ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా అకాడమిక్ డీన్, పటాన్ చెరు బ్రాంచ్ ప్రిన్సిపల్ వి.ప్రేమ్ కుమార్, ఇష్టా డైరెక్టర్ కె వినోద్ కుమార్ స్టేట్ ర్యాంకు వచ్చిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జూనియర్ ఇంటర్మీడియట్లో ఏం మనీషా 466, లావణ్య 465, బైపిసి లో యశస్విని 431,శైలి మోరి 427, హాసిని 425, మరియు సీనియర్ ఇంటర్ లో వేదవతి 986, లావణ్య 984, రాజేశ్వరి 982,నందిత 973, బి వైష్ణవి 971 తోపాటు మా విద్యార్థులు మరెన్నో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారన్నారు. ఇష్టా డైరెక్టర్ కే వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య, రోజు ఒక గంట పాటు ఆటలు, అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన అందించదం, నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉంచడమే ఐఐటి చుక్కారామయ్య ఇష్ట విద్యాసంస్థల ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆ ఉద్దేశంతోనే పటాన్ చెరు, సంగారెడ్డిలో బ్రాంచ్ లను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు,తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.



ప్రచారంలో...
జోరు పెంచిన అభ్యర్థులు

- నేడు నామినేషన్ల చివరి ఘట్టం
- మెదక్ నుంచి నీలం మధు...
- జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కర్
- బీఆర్ఎస్ నుంచి గాలి అనిల్‌కుమార్
- ఇప్పటికే నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు
- రేపు పెద్దశంకరంపేటలో సీఎం రేవంత్‌రెడ్డి సభ
- సిద్దిపేటకు అమిషా రాక

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూకుడు పెంచారు. నామినేషన్ల పర్వం కొనసాగుతుండగానే సభలు, సమావేశాలతో బిజీబిజీ అయ్యారు. ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులంతా నామినేషన్లు వేశారు. గురువారం నామినేషన్ల స్వీకరణకు చివరి రోజు కావడంతో చాలా మంది దాఖలు చేసే అవకాశముంది. బుధవారం మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయనున్న నీలం మధు నామినేషన్ దాఖలు చేసి బీఫాం అందజేశారు. అదే విధంగా జహీరాబాద్ లోక్‌సభ నుంచి పోటీ చేయనున్న కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కర్, బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ కూడా నామినేషన్ వేశారు. ఇంతకు ముందే మెదక్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి నామినేషన్ వేశారు. బీజేపీ నుంచి కూడా మెదక్‌లో రఘునందన్‌రావు, జహీరాబాద్ నుంచి బీబీ పాటిల్ నామినేషన్ వేశారు. రెండు నియోజకవర్గాల నుంచి కూడా ఎన్నికల సంఘం గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు సైతం చాలా మందే నామినేషన్లు వేశారు.

ప్రచారంలో దూకుడు

కాంగ్రెస్, బీఆర్ఎస్ నువ్వానేనా అన్నట్లు ప్రచారంలో దూకుడు పెంచాయి. ఇప్పటికే మెదక్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ తరపున ప్రచార సభ నిర్వహించారు. నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. అదే విధంగా రాష్ట్ర మంత్రులు కొండ సురేఖ, పొంగులేని శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ కూడా ప్రచారంలో బిజీబిజీ అయ్యారు. అదే విధంగా బీఆర్ఎస్ నుంచి మెదక్, జహీరాబాద్ నియోజకవర్గాల అభ్యర్థుల గెలుపు కోసం మాజీ సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. సంగారెడ్డి సమీపంలోని సుల్తాన్‌పూర్‌లో జరిపిన సభ సక్సస్ కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ వచ్చింది. అదే విధంగా జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్ గెలుపు కోసం కూడా భారీ సభ నిర్వహించేందుకు బీఆర్ఎస్ నేతలు ప్లాన్ చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ అభ్యర్థుల తరఫున కూడా అగ్రనాయకులు ప్రచారంలో పాల్గొంటన్నారు. రఘునందన్‌రావు నామినేషన్ కార్యక్రమానికి గోవా సీఎం ప్రమోద్ సామంత్ హాజరయ్యారు. గురువారం సిద్దిపేటలో నిర్వహించనున్న సభకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొని ప్రసంగించనున్నారు.

రేపు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సభ

జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కర్ గెలుపు కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యక్ష ప్రచారంలోకి దిగనున్నారు. పెద్ద శంకరంపేటలో శుక్రవారం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ముఖ్య సలహాదారు షబ్బీర్ అలీ సీఎం రేవంత్‌రెడ్డి సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. నారాయణఖేడ్, జహీరాబాద్, అందోల్‌తో పాటు కామారెడ్డి, ఎల్లారెడ్డి, జక్కల్, బాన్సువాడ నుంచి భారీ జన సమీకరణ చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్లాన్ చేశారు. ఇప్పటికే మెదక్ సభకు హాజరైన రేవంత్‌రెడ్డి ఇదే వారంలో జహీరాబాద్ లోక్‌సభ పరిధిలో జరిగే సభకు కూడా హాజరుకానున్నారు. మెదక్ ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్ని సైతం గెల్చుకోవాలన్న పట్టుదలతో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు.





నామినేషన్లకు చివరి రోజు

నామినేషన్ల ఘటం గురువారంతో ముగియనుంది. ఈ నెల 18న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఆ రోజు నుంచే నామినేషన్లను స్వీకరిస్తున్నారు. ఇప్పటికే మెదక్ పార్లమెంట్ అభ్యర్థులు మెదక్ కలెక్టరేట్‌లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థులు సంగారెడ్డి కలెక్టరేట్‌లో నామినేషన్లు వేశారు. 25వ తేదీతో నామినేషన్లు దాఖలు ప్రక్రియ ముగియనుంది. మధ్యాహ్నం 3 గంటల వరకే నామినేషన్లు స్వీకరిస్తారు. 26న వచ్చిన నామినేషన్లను పరిశీలిస్తారు. నామినేషన్ పత్రాలు సక్రమంగా లేని పక్షంలో వాటిని తిరష్కరిస్తారు. తిరష్కరించబడిన అభ్యర్థులు పోటీలో ఉండేందుకు వీలుండదు.

కల్హేర్ కళాశాలలో 51 మంది ఉత్తీర్ణత

నవతెలంగాణ-కల్హేర్,



మండల కేంద్రమైన కల్హేర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరంలో మొత్తం 197 మంది విద్యార్థులకు గాను కేవలం 51 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ అసద్ ఫారుక్ బొమ్మాడి తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 2023-24 విద్యా సంవత్సరానికి ఎంపీసీలో 25 మంది విద్యార్థులు గాను 5 మంది, బైపీసీలో 25 మందికి గాను10 పదిమంది, హెచ్‌ఈసిలో 22 మంది గాని 2, సిఈసి లో లో 18 మంది గాను0 మొత్తం 89 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 72 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు తెలిపారు. రెండవ సంవత్సరంలో 108 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 74 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.

28వరకు పాలిటెక్నిక్ దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

పాలిటెక్నిక్ విద్యను అభ్యసించేందుకు ఆసక్తిగల విద్యార్థులు పాలిసెట్ అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 28వ తేదీ వరకు గడవు ఉందని సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా, యం.శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు మే24వ తేదీన అర్హత పరీక్షను నిర్వహింస్తారని పరీక్షకు దరఖాస్తు రుసుం. ఎస్సీ ఎస్టీ లకు రూ.250. ఇతరులకు రూ.500చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు

నూతన వధూవరులకు జడ్పీటిసిలు నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదం



నవతెలంగాణ-కల్హేర్

కామారెడ్డి జిల్లా నెమలి గ్రామానికి కి చెందిన ప్రతాపరెడ్డి శోభ కుమార్తె హేమ వివాహము బుధవారం నాడు బోధన్ ఎడపల్లి సరయు కన్వెన్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి కల్హేర్ జడ్పీటిసి నరసింహారెడ్డి, పిట్లం జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కోఆప్షన్ డాక్టర్ అలీ, కృష్ణాపూర్ తాజా మాజా సర్పంచ్ కిష్టారెడ్డి, సంగారెడ్డి జిల్లా డీలర్ సంఘం అధ్యక్షులు విజేందర్ రెడ్డి, జూకల్ కాంగ్రెస్ నాయకులు విట్టల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాములు, టీచర్ దేవేందర్, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ బిల్డర్ శ్రీనివాస్ రెడ్డి, కాంట్రాక్టర్ దత్తురామ్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా మైనారిటీ సీనియర్ నాయకులు ఎండి ఇస్మాయిల్ పటేల్, తదితరులు, పాల్గొన్నారు.

దొంగతనాలు చేయుమని ఒత్తిడి తెచ్చినందుకే హత్య చేశాం



- అన్వర్ అలీ హత్య నిందితులు

నవతెలంగాణ-జహీరాబాద్

ద్విచక్ర వాహనాలతో పోటు మొబైల్ ఫోన్లు దొంగతనం చేయాలని లేకపోతే చంపుతానని బెదిరించినందువల్లనే హైదరాబాద్ లోని ఎల్లమ్మ బండకు చెందిన అన్వర్ అలీని పథకం ప్రకారం హత్య చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని జహీరాబాద్ సీఐ రవి తెలిపారు. బుధవారం స్థానిక సిఐ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం కోహిర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల వెనకలో అన్వర్ ఆలేని ఆయన మిత్రులు కత్తులతో పొడిచి హత్య చేసిన విషయం తెలిసిందే. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. నిందితులు కోహిర్ మర్డర్ కేసు యందు షేక్ అన్వర్ అలీ , హాని సింగ్ గ్రామం ఎల్లమ్మ బండ, హైదరాబాద్‌ను కోహిర్ స్కూల్ పాత బిల్డింగ్ వెనుకల కత్తులతో పొడిచి రాజనెల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ముస్తఖీమ్ , కోహిరి మండలం గురజువాడ గ్రామానికి చెందిన మహమ్మద్ కైఫ్ హత్య చేసినట్లు తెలిపారు. నిందితులు హైదరాబాద్లో ఆటోలు అద్దెకు తీసుకొని వాటిని నడిపి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వీరంతా గ్యాంగ్‌గా ఏర్పడి ద్విచక్ర వాహనాల్లో మొబైల్ ఫోన్లో దొంగతనాలు చేయడం వీరి వృత్తి. బతుకుదెరువు కోసం పట్టణానికి వెళ్లినటువంటి ఆటో డ్రైవర్లతో దొంగతనాలు చేయించడం భయభ్రాంతులకు గురి చేయడం అన్వర్ అలీ ప్రవృత్తి. అన్వర్ అలీ తన మేనమామ వద్ద ఉన్నటువంటి ఆటోలను బయట నుండి బతకడానికి వచ్చినటువంటి వారికి అద్దెపై ఇప్పించి జమానత్ కూడా ఇచ్చేవాడు. ఆటో నడపడంతోపాటు గంజాయి విక్రయించడం గంజాయి సేవించడం లాంటి కార్యక్రమాలు కూడా చేస్తుంటారు. అన్వర్ అలీ కొన్ని రోజులుగా ఇరువురిపై కక్షగట్టి వారంలో 10 వాహనాలు దొంగతనం చేసి ఇవ్వాలి లేదా మిమ్ములను చంపుతానని భయభ్రాంతులకు గురి చేయడంతో ఇరువురు కలిసి అతడిని కోహిరుకు తీసుకువచ్చి అక్కడ గంజాయ్ సేవించి పథకం ప్రకారం పాఠశాల వెనుకకు తీసుకువెళ్లి కత్తులతో పొడిచి హత్య చేసినట్లు నేరస్తులు అంగీకరించారని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామన్నారు. సమావేశంలో కోహిర్ ఎస్సై. విట్టల్ పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, సుధాకర్, శివరాం పాల్గొన్నారు . నిందితులను బుధవారం ఉదయం జహీరాబాద్ ప్రాంతంలో అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందికి అవార్డుల కోసం జిల్లా ఉన్నత అధికారులకు రెఫర్ చేస్తామని తెలిపారు.

స్వతంత్ర అభ్యర్థిగా. నామినేషన్

నవ తెలంగాణ-కోహిర్

మండలంలోని దిగ్వాల్ గ్రామానికి చెందిన సజ్జాపూర్ రమేష్ స్వతంత్ర అభ్యర్థిగా పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు.

వివాహ విందు వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని చల్లగిద్దా తండా గ్రామానికి చెందిన ఆప్తుడు నెహ్రూ నాయక్ కుమారుడు రాజేష్ చౌహాన్ నారాయణఖేడ్ కౌన్సిలర్ వివాహ విందు వేడుక బుధవారం జరిగింది. ఈ విందు వేడుక కార్యక్రమానికి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇంటర్ ఫలితాలలో శ్రీ అక్షయ ప్రభంజనం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక శ్రీ అక్షయ జూనియర్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించారని ప్రిన్సిపల్ శ్రీశైలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయి 2వ స్థానంలో ఇద్దరు విద్యార్థులు ఈ. సహస్ర 467/470, దుర్గ సాయి మనోజ్ 467/470 రాష్ట్రస్థాయి మూడో స్థానం ఆరుగురు విద్యార్థులు 466/470 శివకుమార్ పి. అపర్ణ, అఖిల, రిషిత్ కుమార్, సంజన, దీప్తి, బైపిసి మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయి మూడవ స్థానం విద్యార్థులు హుజైఫా 435/440, 4వ స్థానంలో విద్యార్థులు 434/440 మార్కులతో బసవ కిరణ్, జి. అక్షయ, ఎంఈసి మొదటి సంవత్సరంలో 488/500 మార్కులతో ముగ్గురు విద్యార్థులు పి.శ్రీహర్ష, జస్వంత్, రక్షణ శతి లయ, 487/500 లక్ష్మీశ్రావ్య. సీఈసీ మొదటి సంవత్సరంలో 487/500 మార్కులతో ప్రణీక సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలు ఎంఈసి సెకండియర్ లో 990/1000, సాయినాథ్, 968/1000 నిమ్మి జేమ్స్, బైపీసీ సెకండియర్ విభాగంలో 986/1000 సి.పూజిత, ఎంఈసి సెకండియర్ విభాగంలో 977/1000 శిఖర్ అగర్వాల్, సిఇసి సెకండియర్ విభాగంలో 955/1000 తాయభ తబస్సుమ్, 400 పై మార్కులు 128 మంది విద్యార్థులు 900 పై మార్కులతో 90 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం కరస్పాండెంట్ వీరప్ప డైరెక్టర్లు భానుచందర్ రెడ్డి, సుధాకర్ జోషి, రాజు గౌడ్ అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.



ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారులు



- మండలంలో రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

మండలంలోని రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారాయని వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ నాయకులతో కలిసి కొమురవెల్లి తహసిల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందించారు. అయినాపూర్ నుండి తపస్ పల్లి మీదుగా రాజీవ్ రహదారికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయమైందని, ప్రయాణికులు వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సత్తిరెడ్డి తెలిపారు. కొమురవెల్లి మండల కేంద్రంలోని రాంసాగర్ మీదుగా చేర్యాలకు వెళ్లే రోడ్డు, గురువన్నపేట ఫారెస్ట్ నుండి కుకునూర్ పల్లి వెళ్లే రహదారుల్లో గుంతలు ఏర్పడి రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. ఈ రోడ్ల వెంబడి ప్రయాణించే ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వెళున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కొమురవెల్లి నుండి కొండపోచమ్మ వరకు వేసిన డబుల్ రోడ్డు కు కూడా భారీ గుంతలు ఏర్పడ్డాయని ఈ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కాంట్రాక్టర్ పనులు చేశాడని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని రోడ్లకు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, అత్తిని శారద, మండల నాయకులు ఉల్లంపల్లి సాయిలు, ఆరుట్ల రవీందర్, తాడూరి మల్లేశం, కాసర్ల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడిగా వస్తున్నా.. ఆశీర్వదించాలి

- 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తాను
- కోనాయిపల్లి దేవాలయంలో నామినేషన్‌పై
- సంతకాలు చేసిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి. వెంకట్రామరెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

ప్రజా సేవకోసమే రాజకీయాల్లోకి వస్తున్నట్టు మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పి.వెంకట్రామిరెడ్డి స్వామి వారి వద్ద నామినేషన్ పత్రాలపై సంతకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం ఆలయం బయట విలేకరులతో మాట్లాడారు. 'వెంకటేశ్వర స్వామి సాక్షి గా ప్రమాణంగా చెబుతున్న గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తా' అని వెంకట్రామిరెడ్డి హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు లతో పాటు మెదక్ పార్లమెంటు ప్రజల ఆశీస్సులతో ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలవడం జరిగిందన్నారు. కలెక్టర్ గా ఖ్యాతి ఇచ్చిన ఈ గడ్డ తనకు రాజకీయ జీవితం ఇవ్వాలని కోరారు. మాట తప్పే మనిషిని కాదని, స్వామి వారి సాక్షిగా ట్రస్టు ఏర్పాటు చేసి యువతీ యువకులకు అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా రాధాక్రిష్ణ శర్మ, జడ్పీటీసీ తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, వెంకట్ రెడ్డి,పురేందర్,సొసైటి చైర్మన్ లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీలు నిమ్మ రవీందర్ రెడ్డి, బెదురు తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు మల్లయ్య, వేణు, పరమేశ్వర్, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, క్రిష్ణ, నర్సింలు, వివిధ గ్రామాల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంకాలమ్మ దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి




నవతెలంగాణ-తొగుట

అమ్మవారి దయతో సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గుడికం దుల గ్రామంలో జరుగుతున్న మహంకాళి అమ్మ వారి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురిస్తేనే, రైతు బాగుంటేనే రాజ్యం బాగుం టుందన్నారు. యాసంగిలో చేతికి వొచ్చిన పంటలు ఎండిపోవడంతో రైతులకు తీరని నష్టం వాటిల్లిందన్నారు. అనంతరం మండలంలోని పెద్ద మసాన్ పల్లిలో జరిగిన వెంకట్రావుపేట బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిగారి శివయ్య కుమారుడు గణేష్, వడ్డెర కాలనీకి చెందిన బొడాసు కనకయ్య కుమారుడు మధు, అల్వాలలో జరిగిన వెంకట్రా వుపేట బీఆర్ఎస్ యువ నాయకుడు నాగులపల్లి యాదగిరి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కె హరికృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగని గల్ల మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, బోయి ని శ్రీనివాస్, కొల కనకయ్య గౌడ్, సుతారి రాము లు, రాంబాబు, గంగోళ్ల ఆంజనేయులు, తదితరు లు పాల్గొన్నారు.

కౌటిల్యాలో దువ్వూరి పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-పటాన్ చెరు



కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ బుధవారం డాక్టర్ దువ్వూరి సుబ్బారావు పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. పూర్వ భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్, కౌటిల్యాలోని విశిష్ట విజిటింగ్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ సుబ్బారావు 'జస్ట్ ఎ మెర్సెనరీ నోట్స్ ఫ్రమ్ మై లైఫ్ అండ్ కెరీర్' పేరుతో ఆంగ్లంలో పుస్తకాన్ని రచించారు.డాక్టర్ సుబ్బారావు ఐదేళ్ల (2008-13) పాటు భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్ గా పనిచేశారు. అంతకు ముందు, ఆయన భారత ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శిగా (2007-08), ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (2005-07) కార్యదర్శి వంటి గౌరవనీయమైన పదవులను నిర్వహించారు.ఈ పుస్తకం డాక్టర్ సుబ్బారావు అసాధారణ కెరీర్ కు సంబంధించిన ఆకర్షణీయమైన, శ్రద్ధాసక్తులతో కూడిన కథనాన్ని అందించడమే గాక, యువ నిపుణులకు వారి సొంత వృత్తిలో రాణించడానికి మార్గనిర్దేశనం చేసేలా, యువతను ప్రేరేపించేలా ఉంది. వివిధ శాఖలలో పలు హెూదాలలో అయన చేసిన సుదీర్ఘ ప్రయాణం నుంచి పాఠాలు నేర్చుకోవడంతో పాటు ప్రారంభ జిల్లాస్థాయి నియామకాల నుంచి భారతదేశ బ్యూరో క్రాటిక్ ఫ్రేమ్ వర్క్ వరకు జరిగిన పరిణామ క్రమం, పౌర సేవల్లో లింగ సమానత్వం వంటి పలు ఆసక్తికర అంశాలను స్పృజిస్తూ సాగింది. చివరగా తన తల్లికి రాసిన లేఖను ఈ పుస్తకంలో అచ్చు వేయడంతో పాటు, దానిని డాక్టర్ సుబ్బారావు స్వయంగా చదివి వినిపించడం అందరినీ కదిలింపజేసింది. రచయిత డాక్టర్ సుబ్బారావుతో సంభాషణనను కౌటిల్యాలోని విజిటింగ్ ఫ్యాకల్టీ, ఇండిపెండెంట్, మల్టీమీడియా జర్నలిస్టు స్మితా శర్మ నేర్పుగా నిర్వహించగా, కౌటిల్యా ప్రోగ్రామ్ మేనేజర్ శివంగి శర్మ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ఎస్వి జూనియర్ కాలేజ్ విద్యార్థుల విజయ దుందుభి



నవతెలంగాణ-సంగారెడ్డి: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాలలో ఎస్ వి జూనియర్ కాలేజి విద్యార్థులు విజయ దుందుభి మోగించారు అని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో సిహెచ్. శ్రావ్య- 466 /470 రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించి సత్తా చాటింది అని అన్నారు. బైపిసి విభాగంలో పి. మానస - 433/440 రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించి విజయ ఢంకా మోగించింది అని అన్నారు. ఎం ఈ సి విభాగంలో స్నేహకుమారి 440/500, సిఇసి విభాగంలో సిహెచ్. రుక్మిణి -436/500 మార్కులు సాదించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో జి. స్ఫూర్తిశ్రీ - 985/1000 రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. బైపిసి విభాగంలో ఏ. కావేరి- 977/1000, ఎం ఈ సి విభాగంలో రాజ్ రోషన్ 913/1000, సి ఈ సి విభాగంలో కె. శ్రీమాన్ - 930/1000 మార్కులు సాధించి విజయ కేతనం ఎగురవేశారు. కాలేజి ప్రిన్సిపాల్ రామకృష్ణా రెడ్డి ఫలితాలు సాధించిన విద్యార్థులందరిని అభినందించారు. కాలేజి యాజమన్యం, అధ్యాపక బందం విద్యార్థులందరికి అభి నంద నలు తెలియజేశారు.

వివాహ వేడుకల్లో డిసిసిబి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కల్హేర్



నిజాంపేట మండలంలోని రామ్ రెడ్డి పేట గ్రామ ఎంపిటిసి మన్నె కృష్ణ మేనల్లుడు వివాహ కార్యక్రమానికి డిసిసి ప్రధాన కార్యదర్శి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి తమ్ముడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీకాంత్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు, పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని న్యాల్‌కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సంగారెడ్డిలో జిల్లా కలెక్టర్ ఆఫీసులో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ నామినేషన్ దాఖలు చేశారు. దీనికి మద్దతుగా న్యాల్‌కల్ మండలంలోని గంగావార్, చాల్కి, టెకూర్, చీకుర్తి, ఇబ్రహీంపూర్, పలు గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ ముఖ్య నాయకులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, బలవంత్ రెడ్డి, విఠల్ , రాములు , టేకుర్ ఏటూర్ నాగేష్, తదితరులు ఉన్నారు.

జోగిపేట నుంచి షెట్కార్ నామినేషన్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ -జోగిపేట

జహీరాబాద్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షట్కార్ నామినేషన్ కార్యక్రమానికి బుధవారం కాంగ్రెస్ నాయకులు జోగుపేట నుంచి సంగారెడ్డికి తరలి వెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాలలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా సంగారెడ్డికి పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, డి. శంకర్, రంగ సురేష్, హరికష్ణ గౌడ్, కే. నాగరాజు, దుర్గేష్, చందర్, మాజీ ఎంపిటిసి వెంకటేశం, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు పట్లలో ప్రవీణ్, చిట్యాల మధు, రాజశేఖర్, శరత్ బాబు, కృష్ణ, నాగరాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఉజ్వల కాలేజ్‌లో బుదేరా విద్యార్థికి రెండో ర్యాంక్



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని బుదేరా గ్రామానికి చెందిన మంగలి జనార్దన్ కూతురు మంగలి గాయత్రి సదాశివపేట లోని ఉజ్వల కాలేజ్‌లో ఇంటర్మీడియట్ చదువుతోంది. ఇందులో భాగంగా బుధవారం నాడు వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ఇంటర్మీడియ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మంగలి గాయత్రికి 963మార్కులు సాధించి ఉజ్వల్ కాలేజ్ లో రెండో ర్యాంక్ సాధించింది. దీంతో గాయత్రి తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాగా కాలేజ్ అధ్యాపక బృందం గాయత్రిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో మోడల్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

- మండల టాపర్‌గా నిలిచిన బీపీసీ విద్యార్థి ఉమా తెహరీన్

నవతెలంగాణ - మునిపల్లి: ఇంటర్ ఫలితాల్లో మునిపల్లి మోడల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. బీపీసీలో ఉమేమా తెహరిన్ అనే విద్యార్థిని 934 సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఇందులో భాగంగానే ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విద్యార్థిని బండారి ఉమాకు 894, బీపీసీలో ఉమేమా తెహరిన్‌కు 934, సీఈసీలో మనీషకు 918 మార్కులు వచ్చాయి. కాగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని మన్నె హర్షితకి 403, బీపీసీలో పోసాని అధితికి 368 మార్కులు సాధించారు. . ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ గెలుపుకు బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తేనే విజయం తథ్యమని బిజెపి ముఖ్య నాయకులు మాజీ డిసిసి చైర్మన్ జైపాల్ రెడ్డి అన్నారు బుధవారం మండలంలోని ఎస్ ఎస్ వి రెస్టారెంట్లు లో బిజెపి ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు బిజెపి బూత్ స్థాయి శక్తి కేంద్రాలను సమన్వయం చేసుకొని కష్టపడి పని చేయాలని సంగారెడ్డి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఓంకార్ , ముఖ్య నాయకులు పాండురంగారావు పాటిల్ , శివాజీ పాటిల్ , బసవరాజ్ పాటిల్ , మల్లేష్ , రాము , తదితరులున్నారు

ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో ఇద్దరు బీ ఆర్ఎస్ కౌన్సిలర్ల చేరిక



నవతెలంగాణ -జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన 3 వార్డు కౌన్సిలర్ ఉలవల మాధవి, 19వ వార్డు కౌన్సిలర్ భారతి, బీఆర్ఎస్ నాయకులు రవీంద్ర గౌడ్, సురేష్,వెంకటేశం బీబీపాటిల్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ప్రభాకర్ గౌడ్, మురళీధర్ యాదవ్, జగన్నాథం, గాజుల నవీన్, గంగాజోగినాథ్, జగదీశ్వర్ పట్టణ బిజెపి అధ్యక్షులు శివశంకర్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ఎం ప్రభంజనం

- ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ర్యాంకుల మోత
- అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు
- అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేట పట్టణంలో ఏకైక ప్రైవేట్ జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించి ర్యాంకుల మోత సాధించింది. పట్టణంలోని ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో తమ సత్తా చాటారు. బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం బైపిసి లో ఎం. అఖిల 964/1000, బైపీసీలో వి. సునంద 957/1000, ఎంపీసీలో పి. మానస 952/1000, సీఈసీ లో ఎం. సౌమ్య 947/1000, మార్కులు సాధించి టాపర్లుగా తమ సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో సీఈసీ లో వై. చందు 481/500, ఎంపీసీలో బి. శ్రావణి 459/470, బైపీసీలో హరి చందన 420/440 మార్కులు సాధించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిమ కనబడచడం పట్ల ఎస్ఆర్ఎం కళాశాల ప్రిన్సిపాల్ బి. నర్సింహారెడ్డి, కళాశాల కరెస్పాండెంట్ సిహెచ్. చంద్రశేఖర్, అధ్యాపకులు వెంకన్న, వీరేశం, మహానందు, అనురాధాలు అభినందనలు తెలియజేశారు.

జహీరాబాద్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ అశోక్ కుమార్ నామినేషన్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి సీనియర్ పాత్రికేయుడు అశోక్ కుమార్ జర్నలిస్టులతో కలసి తమ నామినేషన్ను దాఖలు చేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వద్ద నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. రాజకీయాల్లో ప్రక్షాళన కోసమే నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని అన్నారు. పార్లమెంటు పరిధిలోని ఓటర్లు మార్పు కోసం తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాస శాస్త్రి ,నర్సింలు ,రాజు, రామచందర్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని మీరాన్ పేట గ్రామానికి చెందిన మేదరి నాగయ్య కుమార్తె వివాహం బుధవారం మియాపూర్ బొల్లారం సాయిబాబా గుడిలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ తనయుడు రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.యాకోబు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సాయిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేదరి సత్తయ్య, కూలి సురేష్, ముప్పిడి గంగారాం, ఈడిగీ దత్తు, చాకలి కిష్టయ్య, బొక్క రాములు, ఎర్ర ప్రవీణ్ కుమార్, కారంగుల సీమోను, కోరుడు మోహన్, మేదరి శంకర్, తదితరులు, పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యత పెంచేందుకే




- ఆచార్యలో స్కిల్ డెవలప్మెంట్ వర్క్ షాప్

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో నైపుణ్యత పెంచేందుకే స్కిల్ డెవలప్మెంట్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్ అన్నారు. బుధవారం ఆచార్య డిగ్రీ కళాశాల జహీరాబాద్ నందు ఒక్కరోజు స్కిల్ డెవలప్మెంట్ వర్క్ షాప్ ప్రో మైండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రో మైండ్స్ ఫౌండర్ కే .గంగాధర్ విద్యార్థిని విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్, సెల్ఫ్ అవేర్నెస్ ,మేనేజింగ్ ఎమోషన్స్ , టైం మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్యాలు కూడా అవసరం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యాపకులు నందు గౌడ్, నర్సింలు, శ్వేత, నిఖిత, లావణ్య ,దీపిక, కరుణ, ఇష్రత్ సుల్తానా, అమీనా సిద్ధిక తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో విజయకేతనం సాధించిన స్రవంతి కళాశాల విద్యార్థులు

- అందరి కృషితోనే విజయాలు సాధ్యం : ప్రిన్సిపల్ కృష్ణమాచారి



నవతెలంగాణ-జహీరాబాద్

అందరి కృషితోనే రాష్ట్రస్థాయిలో మరో మారు తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులు విజయకేతనం సాధించారని స్రవంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమాచారి అన్నారు. బుధవారం ఉదయం విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో స్రవంతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ మార్కులు సంపాదించి తమ కళాశాల పేరును రాష్ట్ర సయిలో మరోమారు రాణించగలిగినారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో రయాన్ 470 గాను 465 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించారు. బైపిసి మొదటి సంవత్సరం నందు హాఫ్సా ముబారక్ 440కి గాను 433 సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించారన్నారు. బైపీసీ ద్వితీయ సంవత్సరం నందు మజారుద్దీన్ 1000 మార్కులకుగాను 967 సాధించి రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను కనపరిచినారన్నారు. ఎం ఇ సి సెకండియర్ నందు నవ్వూరా ఉమన్ 1000 మార్కులకుగాను 978 సాధించి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. సిసి నందు ముంతజీప్ రెండవ సంవత్సరంలో 1000 మార్కులకుగాను 942 సాధించి టౌన్ నందు రెండవ ర్యాంకు సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 400కు పైన మార్కులు సాధించినటువంటి విద్యార్థులు సుస్మిత 448, నవంబర 438, ముజస్సిర్ 437,స్నేహ 423, అలీన 413, భవాని 404, అల్లాడిఎస్ సాత్విక్ 402 సౌమ్య 422 మార్కులు సాధించారన్నారు. బైపీసీ మొదటి సంవత్సరం నందు 400 పైన మార్కుల సాధించిన విద్యార్థులు ఎస్.కె రెహాన్ 426, సూరజ్ కుమార్ 422,వైష్ణవి 420 క్రాంతి, 449 అహ్మద్, 404 మార్కులు సాధించారన్నారు. సిఇ సి మొదటి సంవత్సరం నందు ఫైసల్ 455, శ్రీనివాస్ 417, సన 407 మార్కులు సాధించారన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో నవ్యశ్రీ ఎంపీసీ నందు వెయ్యి మార్కులకుగాను 940, బైపీసీ నందు యాస్మిన్ 1000కి గాను 943, తహమేన్ ముస్కాన్ బైపీసీ నందు వెయ్యికి 926 ,జి శైలజ ఎంపీసీ నందు వెయ్యికి 909, మధురిమ ఎంపీసీ నందు వెయ్యికి 906, రమ్యలక్ష్మి ఎంపీసీ నందు వెయ్యికి 901 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను కనబరిచినారన్నారు. ప్రతిబ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు పూలమాల శాలువాతో సన్మానించి సంబరాలు నిర్వహించారు.

ఇంటర్ మొదటి సంవత్సరంలోను గాయత్రి జూనియర్ కళాశాల హవా



నవతెలంగాణ-జహీరాబాద్

ఇంటర్ మొదటి సంవత్సరం నందు కూడా గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు బైపిసి సిఇసి, ఎంఈసి నందు రాష్ట్ర స్థాయితో పాటు పట్టణంలో ర్యాంకులు సాధించి తమ ప్రతిభను కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ శాంత కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్ష ఫలితాల్లో గాయత్రీ జూనియర్ కళాశాలకు సంబంధించిన విద్యార్థినిలు బైపిసి మొదటి సంవత్సరం నందు బి విగ్నేష్ 440కుగాను 434 మార్కులు సాధించి టౌన్‌లో మొదటి స్థానంలో నిలిచారు. స్వరూప 440 మార్కులకుగాను 433, మరో విద్యార్థిని, ఇఫ్రా తంజీన్ కూడా 400 మార్కులకు గాను 433 సాధించి టౌన్ ద్వితీయ స్థానంలో నిలిచారు. సీఈసీ నందు సిహెచ్ అభిలాష్ 500కుగాను 480 మార్కులు సాధించి టౌన్ మొదటి స్థానంలో నిలిచారు. మహమ్మద్ ఇర్ఫాన్ ఉద్దీన్ 500 గాను 488 మార్కులు సాధించి పట్టణ ద్వితీయ స్థానంలో నిలిచారు . నిహారిక శారద 500 గాను 495 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండవ స్థానంతో పాటు జహీరాబాద్ టౌన్‌లో మొదటి స్థానంలో నిలిచినారని ప్రిన్సిపల్ తెలిపారు. ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు తినిపించి సంబరాలు నిర్వహించారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో సెయింట్ ఆంథోనీస్ విజయకేతనం





నవతెలంగాణ-సంగారెడ్డి

ఇంటర్మీడియట్ మొదటి, రెండవ, సంవత్సరంలో సంగారెడ్డి లోని సెయింట్ ఆంథోనీస్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఫలితాలను సాధించారని కళాశాల డైరెక్టర్ సాల్మన్ రెడ్డి తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. బైపిసి విభాగంలో మొదటి సంవత్సరంలో జైనబ్ ఫాతిమా కు 436, ఎం.శిరీష, సనలకు 435, మహాలక్ష్మికి 433 వచ్చాయని తెలిపారు. బైపిసి రెండో సంవత్సరంలో కే. నందిని 990,పి.రిషిక 975, సాధించగా, ఎంపీసీ మొదటి సంవత్సరం జి. నందిని 466, బి.సంధ్యారాణి 465, సయ్యదా, మీనాజ్, నాజిని 464 సాధించగా, ఎంపీసీ రెండో సంవత్సరంలో ఎస్. దీపిక 987, సుల్తానా 986, ఈ.శాంభవిశ్రీ 985, సి ఈ సి విభాగంలో మొదటి సంవత్సరం లో సిహెచ్ యోగితా 473, అమ్ము శ్రీ చౌదరి 471, ఫిహా 470, సిఈసి రెండవ సంవత్సరంలో పి. స్నేహ 951, ఎం ఈ సి మొదటి సంవత్సరం విభాగంలో ఆయుష జబీన్ 470, కే సాహిత్య 442, ఎం ఈ సి రెండో సంవత్సరంలో దీపికా చౌదరి 975 మార్కులు సాధించారని తెలిపారు . విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఈ జ్యోతి రెడ్డి, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి అభినందించారు.

నారాయణఖేడ్ ప్రభుత్వ కాలేజ్ స్టేట్ టాపర్

- ఆటో డ్రైవర్ కూతురు స్టేట్ ఫస్ట్ ర్యాంక్



నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రాష్ట్ర మొదటి ర్యాంకు రెండవ ర్యాంకు మూడో ర్యాంకులు రావడం జరిగింది. ఈ విద్యార్థులను ఆర్డిఓ డిఎస్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ మారుమూల ప్రాంతమైన నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి ర్యాంకు రావడం చాలా గర్వకారణమని అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న బైజ శాబా తండ్రి ఎండి అబ్దుల్ కైమ్ ఆటో డ్రైవర్ కూతురు స్టేట్ మొదటి ర్యాంకు సాధించడం చాలా గర్వకారణం అని అన్నారు. అలాగే 2 ర్యాంకు సాయి వాణి, మూడవ ర్యాంకు అక్షయ రాథోడ్ తండ్రి లక్ష్మణ్ రాథోడ్ హిందీ పండిత్ గమ్య నాయక్ తండ మండల నిజాంపేట్ ఫలితాలు సాధించడం చాలా ఆనందంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కళింగ కష్ణ ఉపాధ్యాయ బృందం ఎమ్మార్వోలు తదితరులు పాల్గొన్నారు...

ఇంటర్ లో సత్తా చాటిన వెలిమెల మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-రామచంద్రాపురం: తెల్లాపూర్ మున్సిపాలిటీలోని వెలిమెల గ్రామంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో మొత్తం 131 మందికి గాను 91 మంది విద్యార్థులు పాసై 69.5 0 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ నుండి సత్య నివేదిత 977 మార్కులు, బైపీసీ నుండి వర్ధిని 978 మార్కులు, సీఈసి నుండి సౌమ్య 911 మార్కులు, ఎంఈసి నుండి కావ్య 921 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కళాశాల నుండి 154 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 79 మంది పాసై 51.30 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ నుండి ఐశ్వర్య 441 మార్కులు, బైపిసి నుండి హారిక 423 మార్కులు, ఎంఈసి నుండి నిఖిల్ గిరి 471 మార్కులు, సీఈసి నుండి సాయి దీప్తి 462 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభ చూపిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్ర స్థాయిలో షాహీన్ గ్రూప్ ప్రథమ స్థానం



- మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ ఫుర్ ఖాన్

నవతెలంగాణ-జహీరాబాద్: షాహిన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి జూనియర్ కళాశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి తమ ప్రతిభను కనబరిచారని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఫురాన్ తెలిపారు. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో తమ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ ర్యాంకులు అధ్యాపక బృందం కళాశాలలోని సిబ్బంది మొత్తం అందరి కృషి మేరకే సాధించగలిగారని అన్నారు. ఇకముందు కూడా తమ సంస్థల విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థుల కోసం వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించి వారికి కావలసినటువంటి సౌకర్యాలను సమకూర్చి తమ సంస్థ ఎన్నో విధాలుగా తోడ్పాటు అందిస్తుందని అన్నారు. తమ సంస్థలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న షేక్ సమీర్ 438/440 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించారని అభినందించారు. సంగారెడ్డి, జహీరాబాద్‌లోని షాహీన్ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారన్నారు. బైపీసీ మొదటి సంవత్సరం లో షేక్ సమీర్ రాష్ట్ర స్థాయిలో 438/440 ప్రథమ స్థానం సంపాదించారన్నారు. ముహమ్మద్ అక్రమ్ హుస్సేన్ 437/440, జుబియా మెహ్రీన్ 437/440, అమీనా తమ్‌కీన. , రూమీసా 436/440, ఫిర్దోస్ ఫాతిమా 434/440, సమియా 434/440, అమీన పర్వీన్433/440, సైదా ఉమామ హాని 431/440, సైదా కర్మస్ 430/440, అదే విధంగా ఎంపీసీలో మొదటి సంవత్సరంలో సఫా 467/470, ముహమ్మద్ సాహిల్ 466/470, సయ్యద్ తస్మియా 464/470, అయాజ్ 40 3 ,అబిద్ షా /470, అదే విధంగా, సీఇసీ మొదటి సంవత్సరంలో, తల 484/500, సమ్రీన్ 431/500, సైదా సదాఫ్ 426/500, కతేజా బేగం 401/501 . అదే విధంగా, నషారా తహానీ 978/1000, ఉమ్ హబీబా 974/1000, నిషాత్ ఉజ్మీ 973/1000 బైపీసీ రెండవ సంవత్సరంలో, అదే విధంగా ముహమ్మద్ నస్రుల్లా ఎంపీసీలో 1000, ఆయేషా తబస్సుమ్ 958/1000, అస్మా తమ్‌కీన్ 942/1000, అదే విధంగా సీఇసిలో నషారా అడిబా 894/1000, సుహానా 904 -ఉల్-జమాన్ 890/1000. లకు వచ్చాయి. అబ్దుల్ ఫుర్కాన్ సాహెబ్ షాహీన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ ఖాద్రీతో పాటు, మహ్మద్ నయీమ్ హాజరైన విద్యార్థులందరినీ అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ఉజ్వల విద్యార్థుల ర్యాంకుల మోత



నవతెలంగాణ-సదాశివపేట

బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో సదాశివపేట పట్టణంలోని ఉజ్వల కళాశాల విద్యార్థులు పట్టణ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి పట్టణంలోనే చరిత్ర సృష్టించారు. సీనియర్ ఎంపీసీలో ఏం.వైష్ణవి 983 మార్కులతో పట్టణంలోనే ఫస్ట్ ర్యాంకు, బీబీసీ వన్ లో నేహా ఫిర్దోస్ 435 బై 440 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకును, సీఈసీ ఫస్ట్ లో అక్షిత 457/500 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంకును, ఎంపీసీ ఫస్ట్ లో 452 బై 470 మార్కులతో మోమినబేగం టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించి విజయ కేతనాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ అధ్యక్షతన ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పట్టణంలోని ఎంపీసీ, బైపిసి, సిఇసి మూడు గ్రూపుల్లో కూడా ఉజ్వల విద్యార్థులే టౌన్ ఫస్ట్ ర్యాంకును మరియు టౌన్ సెకండ్ ర్యాంకును సాధించడం అనేది కేవలం ఉజ్వల విద్యార్థులకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోల వెంకటేశం, రఘువర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు అమరేందర్ రెడ్డి, ఎం.నాగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

హద్నూర ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 14 మంది పాస్



నవతెలంగాణ-న్యాల్‌కల్: మండలంలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫలితాల్లో రెండవ సంవత్సరం విద్యార్థులు 14 మంది పాసైనట్లు కాలేజ్ ప్రిన్సి పాల్ అశోక్ తెలిపారు. 60 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 23 శాతంతో 14 మంది విద్యార్థులు పాసయ్యారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థి అమరేశ్వరి బైపిసి 876 ఉత్తీర్ణతతో కాలేజ్ టాపర్ గా నిలిచింది. రెండో స్థానంలో బైపిసీ నందిని 839 ఉత్తీర్ణతతో సాధించింది ఫస్ట్ ఇయర్ విద్యార్థులు ఫలితాలో 90 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 14 మంది విద్యార్థులు పాసయ్యారని 15 శాతం వచ్చిందని ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ తెలిపారు

నీలం మధును గెలిపించి చరిత్ర తిరగరాయాలి

రాష్ట్ర ఫిషర్ మెన్ కార్యదర్శి తలారి మల్లేష్ ముదిరాజ్



నవతెలంగాణ-వెల్దుర్తి

మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో 25 ఏళ్ల చరిత్రను తిరగరాయాలని కాంగ్రెస్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలిపించి అన్ని పార్టీలను కంగు తినిపించాలన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికలు ఛాలెంజ్‌గా తీసుకొని సమన్వయముతో ముందుకెళ్దామన్నారు. గతంలో ఏ పార్టీ కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల అభ్యర్థులకు అవకాశమిచ్చిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాన్ని అక్కున చేర్చుకొని టికెట్లను కేటాయించిందన్నారు. నీలం మధు ముదిరాజ్ మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బరిలో దింపడానికి బీఫామ్ అందజేసి నామినేషన్ వేయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నీలం మధు ముదిరాజును మనమంతా ఏకమై బిసి బిడ్డను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈనెల 25న జరిగే నీలం మధు రోడ్డు షోను రామంతపూర్‌లో జరిగే ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేయాలన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన బీఆర్ఎస్ జిల్లా నాయకులు

నవతెలంగాణ-చేగుంట



చేగుంట ఉమ్మడి మండలం కసాన్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడి కుమారుడి వివాహం బుధవారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, చేగుంట మండల పార్టీ అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఎంపిటిసి గణేష్, నాయకులు సంతోష్ కుమార్, ఉరడి యాదగిరి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మాయమాటలు ప్రజలు నమ్మరు

ఎమ్మెల్సీ ఫారుక్ హుసేన్



నవతెలంగాణ-చేగుంట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోక మాట తప్పి గద్దెనెక్కిందని ఎమ్మెల్సీ ఫారుక్ హుసేన్ అన్నారు. చేగుంట మండలం రెడ్డిపల్లి కాలనీ బంటి డాబా వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకటరామిరెడ్డి మొదటి నామినేషన్ సెట్టు వేశామని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, అడ్డదారిన గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయ మాటలతో మభ్యపెట్టి, ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకుల మాట ప్రజలు నమ్మబోరని, మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అలీ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు రబ్బాని, రహీముద్దీన్, వికలాంగుల ఫోరం జిల్లా అధ్యక్షులు మీర్ గియాస్ ఉద్దీన్, వల్లూరు బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షులు వహీద్, షాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌కు భారీగా తరలి రావాలి

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం గురువారం ఉదయం 10 గంటలకు ఉంటుందని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి తూప్రాన్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి రావాలని ఆయన సూచించారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలు మోసగిస్తుందన్నారు. ఇటు కాంగ్రెస్ ప్రభుత్వానికి అటు బిజెపి పార్టీకి గుణపాఠం చెప్పే విధంగా ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి పేర్కొన్నారు.

పుస్తె మట్టెలు అందజేసిన జెడ్పీటీసీ



నవ తెలంగాణ- నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన పెద్ద గోని స్వరూప భాస్కర్ గౌడ్‌ల కూతురు అంజలి వివాహానికి బుధవారం శివంపేట జడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత డబ్బులతో పుస్తె మట్టెలు, రూ.5 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు బాసంపల్లి రామా గౌడ్, పెద్ద గోని హరిశంకర్ గౌడ్, అశోక్, నటరాజ్ గౌడ్, సుదర్శన్ గౌడ్, శోభన్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

పేదింటి ఆడపిల్లకు పుస్తే మట్టెలు అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నగరం గ్రామపంచాయతీకి చెందిన గుగులోత్ రవి, రణిజా గారి కుమార్తె గుగులోత్ శిల్ప వివాహముకు జబ్బెరువు తాండ గ్రామపంచాయతీ కి చెందిన డాక్టర్ మోహన్ నాయక్ పుస్తె మట్టేలు అందజేయడం జరిగింది. మోహన్ నాయక్ మాట్లాడుతూ బంజారా పేదింటి ఆడ పిల్లలకు ఎవరికైనా పుస్తే మట్టెలను అందజేస్తానని అన్నారు. పుస్తే మట్టెలను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బంజారా నాయకులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో డాక్టర్ మోహన్ నాయకు చేస్తున్నందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో నగరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గేమ్ సింగ్ నాయక్, రూప్సింగ్, రాజు, బాబు, ధన్ రాజ్, నరేందర్, వినోద్, విట్టల్, గోపాల్, చందు, పంతులు, తండా నాయకుడు లాల్యా, బీజల్ , కుటుంబ సభ్యులందరూ కూడా పాల్గొని కృతజ్ఞతలు తెలపడం జరిగింది

నేడు బండి సంజయ్ నామినేషన్

నవతెలంగాణ-బెజ్జంకి

నేడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేయనున్నారని మండలంలోని బీజేపీ శ్రేణులు హజరై విజయవంత చేయాలని బుధవారం బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి కోరారు.దాచారంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో నామినేషన్ పర్వానికి బీజేపీ శ్రేణుల తరలింపుపై బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు సమీక్ష నిర్వహించారు.మండల ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి అనిల్ రావ్,బీజేపీ మండల నాయకులు కచ్చు సంపత్ పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీపీ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కీర్తిశేషులు విగ్రహం రామా గౌడ్ తనయుడు విగ్రహం శ్రీనివాస్ గౌడ్ కుటుంబం పెద్ద శంకరంపేట మండలంలో 30 సంవత్సరాలుగా రాజకీయ ఉనికిని చాటుకుంటూ వివిధ పదవుల్లో కొనసాగారు. గతంలో పెద్ద శంకరంపేట ఎంపీపీగా రెండు పర్యాయాలు చేయడమే కాకుండా నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ కీలక నేతగా కొనసాగారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ భూపాల్ రెడ్డికి టికెట్ ఇవ్వడంతో పార్టీ నిర్ణయానికి కట్టుబడి అప్పటి రాష్ట్ర మంత్రి సూచన మేరకు పని చేశారు. ఇటీవల కార్యకర్తలు పార్టీ మారాలని మెజార్టీ కార్యకర్తలు సూచించడంతో మండల అభివృద్ధి కొరకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్, జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్, మలిశెట్టి యాదవ్, మహంకాళి కృష్ణమూర్తి, రవి గౌడ్ పెద్దశంకరంపేట మండల కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లాలో రెండవ స్థానం సాధించిన నార్సింగి ప్రభుత్వ కళాశాల

నవతెలంగాణ-నార్సింగి



బ్రహ్మణి

రాష్ట్ర వ్యాప్త ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలను రాష్ట్ర ఇంటర్ బోర్డు బుధవారం ఫలితాలను విడుదల చేసింది. ఇంటర్ ఫలితాలలో మెదక్ జిల్లాలో నార్సింగి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాలలో రెండో స్థానం సంపాదించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన ఉపాధ్యాయుడు కే. శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో కళాశాలలకు ఉత్తమ ఫలితాలలో రెండో స్థానం రావడం సంతోషకరమని, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు గర్వ కారణమన్నారు. పరీక్షా ఫలితాలను వివరిస్తూ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 87 శాతం, బైపీసి లో 88 శాతం, సీ ఈ సీ లో 56 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ లో 100 శాతం, బైపీసి లో 96 శాతం, సీ ఈ సీ లో 87 శాతం ఉత్తీర్ణత సాధించామని వివరించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో కోమల్ 912 మార్కులు సాధించగా, బైపీసి లో బ్రాహ్మని 927, సీ ఈ సీ లో సబా బేగం 738 మార్కులను సాధించగా,ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ లో కీర్తన 470 కి గాను 441 మార్కులు, బైపీసి లో స్పందన 440 కి 410, సీ ఈ సి లో మానస 500 కు 382 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శుభాకాంక్షలు తెలిపారు. ముందు ముందు ఇంకా మంచి ఫలితాలను పొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణులు కానీ విద్యార్థులు కలత చెందవద్దని, పట్టుదలతో కృషి చేసి మళ్లీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించవచ్చన్నారు.

పెద్దమ్మ వార్షికోత్సవానికి విరాళం



నవతెలంగాణ- నిజంపేట

ముదిరాజుల ఆరాధ్య దైవం అయిన శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవాని పురస్కరించుకొని నిజంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో ప్రారంభమైన పెద్దమ్మ కళ్యాణానికి ఎల్ఐసి ఏజెంట్ నంద్యాల ముత్యం రెడ్డి తన వంతు సహాయంగా అమ్మవారి కళ్యాణానికి రూ.11,111/- లు విరాళంగా ఇవ్వడం జరిగిందని ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కత్తుల స్వామి, సౌడ స్వామి, బోయినీ సిద్దరములు, బాయిని ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ ఏర్పాటు చేసిన ఆర్టీసీ అధికారులు

నవతెలంగాణ-నిజాంపేట



ఎన్నో సంవత్సరాల నుంచి నిజాంపేట మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో మండల కేంద్రంలోని నూతన బస్ స్టాప్ వద్ద బస్సు షెల్టరు ఏర్పాటు చేయడం జరిగింది. నిజాంపేట మండల కేంద్రానికి చెందిన చిన్న పైడి శ్రీనివాస్ రెడ్డి తన సొంత 20 గుంటల భూమిని ఆర్టీసీ కి దానం చేసి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగింది. మెదక్ బస్ డిపో మేనేజర్ సుధా మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రయాణికులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయడం జరుగిందన్నారు. ఆర్టీసీకి సంబంధించిన ఖాళీ స్థలంలో భూమిలో హద్దు బందులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో ఆర్టీసీకి నిధులు కేటాయించినట్లయితే మండల కేంద్రంలో నూతన బస్టాండు కట్టించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ప్రయాణికులకు సేవలందించడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో ఎంతోమంది డిపో మేనేజర్లు వచ్చిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని ప్రస్తుత డిపో మేనేజర్ వచ్చిన తర్వాత నిజాంపేట బస్టాండ్ స్థలాన్ని గుర్తించి హద్దు బంధువులు ఏర్పాటు చేసినందుకు నిజాంపేట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కంట్రోలర్ బాబు సింగ్, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడే మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ మండల సర్వసభ్య సమావేశం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు ఎంపీపీ చింత స్వప్న రవి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని మండల ఇన్చార్జి అభివృద్ధి అధికారి రియాజుద్దీన్ తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమావేశానికి పూర్తి సమాచారంతో రావాలని ఆయన కోరారు.

శేరిపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-నార్సింగి



మండల పరిధి గ్రామమైన శేరిపల్లి లో శంకరంపేట్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరి రాజు, నార్సింగి మండల అధ్యక్షుడు మైలారం బాబుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిపల్లి గ్రామ కమిటీ శాఖ అధ్యక్షునిగా ఇండ్ల శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు గ్రామ శాఖ అధ్యక్షునిగా ఏకాగ్రవంగా నియామకం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన వంతు బాధ్యతగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, జరగబోయే లోక్సభ ఎన్నికల్లో పార్టీకి గ్రామం నుంచి భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారితో మమేకమై పార్టీని ముందుకు నడుపు తానన్నారు. తనను అధ్యక్షునిగా నియమించిన మండల పార్టీ శంకరంపేట రాజుకి మండల పార్టీ నార్సింగి మండల అధ్యక్షులు మైలారం బాబుకు ఎంపిటిసి సంతోష స్వామి, గ్రామ ప్రజలకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రైతుబంధు డైరెక్టర్ జమాల్ పూర్ రమేష్, శేరిపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ భాగ్యలక్ష్మి రమేష్, చెప్యాల సత్యనారాయణ, చింతల మల్లేశం, బోయిని రమేష్ పాల్గొన్నారు.

క్షేత్ర పరిశీలనే ఉత్తమ అధ్యయనం

మురళి వర్దేల్లి

నవ తెలంగాణ-మెదక్ టౌన్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్, వృక్ష శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు హెర్బేరియం తయారీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొక్కల భాగాలను సేకరించి వాటిలోని తేమను తొలగించి ఎండిన తర్వాత సూక్ష్మజీవ రహితం చేసి, వివరాలతో పొందుపరిచి, భద్రపరిచే విధానాన్ని హెర్బేరియం అంటారని, హెర్బేరియం పరిశోధన కొరకే కాగా మొక్క పుష్పించే కాలం లభించే ప్రదేశంను, మొక్క వర్గీకరణతో పాటు శాఖీయ నిర్మాణము, ప్రత్యుత్పత్తి నిర్మాణాలు వాటి లక్షణాల గురించి అధ్యయనము చేయుటకు వీలవుతుందని కార్యక్రమం కన్వినర్ మురళి వర్దేల్లి తెలియజేసారు. అంతరం విద్యార్థులను కళాశాల ప్రాంగణంలో క్షేత్ర స్థాయిలో మొక్కల జాతుల గుర్తింపు, మొక్కల సేకరణ చేయించి హేర్బేరియం కొరకు వాటిని నిలువచేయు విధానంపై హస్తకృత్యరూపం ద్వారా అధ్యయనం చేయించారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.దినకర్, ఉపన్యాసకులు డా.బి.రాజు, ల్యాబ్ ఇంచార్జ్ సుధారాణి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల అందజేత

నవతెలంగాణ-నిజాంపేట



మండలపరిధిలోని చల్మేడ గ్రామానికి చెందిన వడ్ల శ్రీలత యాదగిరిల కూతురు శ్రుతి వివాహానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల రమేష్ పుస్తె మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు నిరంతరం సేవ చేస్తానని ఆయన తెలిపారు. పేదవారికి సహాయం చేయడంలో ఉన్న ఆనందం ఎక్కడ దొరకదన్నారు.గ్రామంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. గ్రామంలో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎన్నికలకు సంబంధం లేకుండా నిరంతరం ప్రజాసేవలో కొనసాగుతానని భగవంతుడు నాకు కలిగిస్తున్న దాంట్లో కొంత ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కర్ణాకర్ రెడ్డి, కాకి రాజయ్య,రాగుల బాబు,రెడ్డి యాదగిరి, సంగెపు శ్రీనివాస్, తుమ్మల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనాలు చెల్లించరా...?

బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవ తెలంగాణ-గజ్వేల్



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనాలు చెల్లించకుండా కేంద్ర ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురిచేస్తోందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ప్రశ్నించారు. బుధవారం మహనీయుల జయంతుల మాస ఉత్సవం సందర్భంగా డిబిఎఫ్ చేపట్టిన భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారంలో గజ్వేల్ మండలం జాలిగామ చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి కూలీలకు కనీస కూలి 300 రూపాయలు పెంచినప్పటికీ ఆచరణలో కూలీలకు 70 నుంచి 100 రూపాయల లోపే చెల్లిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం 100 రోజుల పనిని పూర్తిచేసిన కూలి రాజలింగం గౌడ్ కుటుంబాన్ని, అదేవిధంగా మేటుగా సక్రమంగా విధులు నిర్వహిస్తున్న కృష్ణను శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

సివిల్ ర్యాంకర్ అఖిల్ ను సత్కరించిన కాలనీవాసులు

నవ తెలంగాణ - కొండపాక



కొండపాక గ్రామానికి చెందిన బుద్ధి అఖిల్ ఐఏఎస్ లో ర్యాంకు సాధించడంతో ఆ కాలనీవాసుల్లో ఆనందం వెల్లి విరిచింది. తమ కళ్ళ ముందు పెరిగిన పిల్లగాడు కలెక్టర్ కాబోతున్నాడని ఆనందం వారి మాటల్లో వ్యక్తం అవుతుంది. ఢిల్లీ నుంచి వచ్చిన అఖిల్ నివాసముంటున్న కొండపాకలోని క్రాంతి నగర్ లో కాలనీవాసులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు యాదవ్, మాజీ వార్డు సభ్యులు జంజరపు నరసింహులు, ఎండి షఫీ ,ఈరబోయిన నర్సింహులు, కరుణాకర్ ,దుబ్బుల సత్తయ్య, రవీందర్ ,పరుశరాములు గౌడ్, మల్లేశం ,రమేష్ ,విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'బహుజనులు రాజ్యాధికారం వైపు నడవాలి'

నవతెలంగాణ - జగదేవపూర్



బహుజన్ సమాజ్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బుధవారం జోడుముంతల నవీన్‌ను నియమించారు. బీఎస్పీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో జోడుముంతల నవీన్ మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం బహుజనులు అందరూ ఏకం కావాలి తెలిపారు. బీసీ బహుజనులు తమ ఓట్లను తాము వేసుకొని రాజ్యాధికారానికి దగ్గరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా అధ్యక్షులు ఓంప్రకేశ్, జిల్లా ఆర్గనైజర్ నరేష్ ,గజ్వెల్ ఇంచార్జి కెతోజి వినోద్ చారి, గజ్వెల్ నియోజకవర్గ అధ్యక్షులు రమనాకర్, నాయకులు గుర్రం ఎల్లం కనకప్రసాద్, చందు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి వృద్ధురాలు మృతి

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్



మతిస్థిమితం లేని వృద్ధురాలు బావిలో పడి మృతి చెందిన సంఘటన బుధవారం హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన యమ రాజవ్వ (70) మతిస్థిమితం లేక బావిలో పడి మృతి చెందింది. రాజవ్వ మూడు రోజుల క్రితం ఇంటి నుండి బయటికి వెళ్ళింది. ఇద్దరు బిడ్డలు ఉండటంతో కుటుంబ సభ్యులు బిడ్డల ఇంటికి పోయిందని అనుకున్నారు. బుధవారం ఉదయం గ్రామానికి చెందిన రైతు గూళ్ళ అంజయ్య తన వ్యవసాయ బావిలో దుర్వాసన రావడంతో నీటిపై తేలి ఉన్న శవాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పందిళ్ళ గ్రామానికి చెందిన రాజవ్వగా గుర్తించారు . కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నవ వదువుకు పుస్తె మెట్టెలు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన తలారి సత్తమ్మ-మల్లయ్యల కూతురు సౌందర్య వివాహానికి మర్కుక్ ఎంపీపీ తాండపాండు గౌడ్ పుస్తె మెట్టెలు బుధవారం అందజేశారు.ఆయన వెంట మాజీ యూత్ మండల అధ్యక్షులు కర్ణాకర్, చెక్కలి రాములు, తాజా మాజీ వార్డు సభ్యులు గణేష్, చాకలి నర్సింలు, కృష్ణ రమేష్ ,తదితరులున్నారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోము

బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్

బీఆర్ఎస్ నుండి వంగ బాల్‌రెడ్డి సస్పెన్షన్

నవ తెలంగాణ- దుబ్బాక

పార్టీ ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తూ పార్టీ సిద్ధాంతాలకు విధానాల పరంగా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని,అలాంటి వారిపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తామని బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకష్ణ గౌడ్ హెచ్చరించారు.పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు,మాజీ రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు వంగ బాల్ రెడ్డి ని బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు వంగ బాల్ రెడ్డిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

ఘనంగా బొడ్రాయి, దుర్గామాత ఉత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-అక్కన్నపేట

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో బుధవారం బొడ్రాయి, దుర్గమాత ప్రతిష్ఠోత్సవ కార్యక్రమాన్ని తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, ఎంపిటిసి పెసరు సాంబరాజు నేతృత్వంలో కుల సంఘాల పెద్ద మనుషులు, ఉత్సవ నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభించారు. మొదటి రోజు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో గ్రామస్తులందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల పెద్దలు, ఉత్సవ కమిటి బాధ్యులు జీళ్ళ ఒదయ్య, కాశబోయిన సమ్మయ్య, జాగీరు రవీందర్, కందుల శ్రీనివాస్ రెడ్డి, కాశబోయిన ఎల్లయ్య, గంగారపు రాజు, తాళ్లపల్లి మల్లేషం, పీరెళ్ల లింగమూర్తి, మిట్టపెల్లి సత్యనారాయణ,ముద్రబోయిన కొమురయ్య, మిట్టపెళ్లి సాంబరాజు, బొడిగం రాజిరెడ్డి, గొట్టె సంపత్,పొడిశెట్టి కుమారస్వామి, నారదాసు ఈశ్వర్, పెసరు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ బీజేపీ ఆధ్వర్యంలో యువ చౌపాల్



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ బీజేపీ ఆధ్వర్యంలో యువ చౌపాల్ నిర్వహించినట్లు బీజేవైఎం పట్టణాధ్యక్షుడు కరుణాకర్ తెలిపారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు విజయానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. మెదక్ పార్లమెంటులో బీజేపీ విజయం సాధించాలని రాష్ట్ర ప్రోగ్రాం ఆర్డినేటర్ ఆంజనేయులు గౌడ్ అన్నారు. నెలరోజుల పాటు అందరూ కష్టపడాలని ఆయన సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, ఆర్కే యాదవ్, నాగేష్, స్వామి, శివ, కర్ణాకర్, కనకరాజు ఉన్నారు.

పార్లమెంటు ఎన్నికలలోపు గజ్వేల్‌లో బీఆర్ఎస్ ఖాళీ

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



పార్లమెంటు ఎన్నికలలోపు గజ్వేల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి పదంలో నిలబెడతానని నర్సారెడ్డి అన్నారు. అన్ని మండలాల జడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, సింగల్ విండో చైర్మన్లు పార్టీలోకి రావడానికి తనకి ఫోన్ ద్వారా సమాచారం ఇస్తున్నారని ఆయన అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రేగొండ, గంగిశెట్టి రాజు, శ్రీనివాస్, నంగునూరు సత్యనారాయణ, జహీర్, షరీఫ్ తో పాటు దాదాపు 100 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, నక్క రాములు గౌడ్, రాజు, మల్లారెడ్డి, అను తదితరులు ఉన్నారు.

రైతులు వేసవిలో దుక్కులు చేసుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్



వేసవి దుక్కి దున్నటం ద్వారా కలుపు మొక్కలన్నీ వేర్లతో పెకిలించి నేల లోపలి పొరల్లోకి చేరతాయి. దీని వలన సూర్యరశ్మి సోకి కలుపు మొక్కల విత్తనాలు నిర్వీర్యం అవుతాయని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి డా.టి.నాగేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎంత లోతుగా దుక్కి దున్నుకోవాలనేది మనం వేయబోయే పంటనుబట్టి కూడా ఉంటుందని, లోతు వేర్లు పంటల అయిన కంది, ఆముదం, పత్తి లోతుగా దున్నుకోవాలి. మొక్కజొన్న, జొన్న, వేరుశనగ మొదలగు పంటల వేర్లు మధ్యరకంగా లోతు ఉంటే 15 నుండి 20 సెం.మీ. లోతు సరిపోతుందన్నారు. లోతుగా దున్నినప్పుడు గట్టిపొర విచ్ఛిన్నమై నేల గుల్లగా తయారవడమే కాకుండా నేలలో గాలి శాతం మరియు నీటిని పీల్చుకునే లక్షణాలు పెరుగుతాయన్నారు. సూక్ష్మజీవుల సంతతి, చర్యలు పెరుగుతాయని, నేలలోని సేంద్రియ పదార్థాలు త్వరగా విచ్ఛిన్నమై పోషకాలుగా విడుదల అవుతాయన్నారు. వర్షపు నీరు లోపలి పొరలలోకి ఇంకి భూమి సారాన్ని పెంచుతుందన్నారు. నేలను తిరగవేయడం వలన నేలలోని చీడపురుగులన్ని నేలపైకి రావడం వలన పక్షులు వాటిని తిని చంపి వేస్తాయన్నారు. వేసవిలో దున్నే ముందు నేలలో పశువుల ఎరువుగాని, కంపోస్టుగాని మరియు చెరువులోని నల్లమట్టిని గాని వెదజల్లడం వలన నేల సారవంతమౌతుందన్నారు. మొండి జాతికి చెందిన తుంగ వంటి కలుపు మొక్కలు అన్ని రకాల నేలల్లో సమస్యాత్మకంగా మారుతున్నాయన్నారు. ఇలాంటి కలుపు మొక్కల దుంపలులో దుక్కులు చేయడం వలన సూర్యరశ్మికి బహిర్గతమై చనిపోతాయన్నారు. ఇవి ఏ కారణం చేతనైనా నేల లోపలి పొరలు గట్టిపడి, మురుగునీరు పోవు మార్గం లేనపుడు గాలి , నీటి శాతం మొక్కకు తగు మోతాదులో తగ్గుతుందన్నారు. దీని ద్వారా పంటల మొక్కల వేర్లు పెరుగుదల, పోషకాల లభ్యత తగ్గి, శ్వాసక్రియ లాంటి చర్యలు తగ్గుతాయన్నారు. పంట మొక్కలు చనిపోవడం జరుగుతుందన్నారు. ఈ సమస్యను నివారించడానికి వేసవి దుక్కులు చేయడం ద్వారా భూమిలోని గట్టి పొరలు విచ్ఛిన్నమై నేల గుల్లబారుతుందన్నారు. నేలలో గాలి శాతం, నీటిని పీల్చుకొనే లక్షణాలు పెరుగుతాయని, వీటి ద్వారా సూక్ష్మజీవుల సంతతి చర్యలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్, విష్ణువర్ధన్ ,తదితరులున్నారు.

పరీక్ష తప్పినా నిరాశ చెందొద్దు

జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు

నవతెలంగాణ -గజ్వేల్



ఇంటర్మీడియట్ పరీక్షల్లో తప్పినా విద్యార్థులెవరూ అధైర్యపడొద్దని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరాశకు లోనై క్షణికావేశంలో ఎటువంటి తప్పుడునిర్ణయాలు తీసుకొవద్దని పరీక్ష తప్పినంత మాత్రాన జీవితం కోల్పోయినట్టు కాదని కొత్త అవకాశాలను సృష్టించుకుని పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రులు వారివారి పిల్లలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని, దేశభవిష్యత్ నిర్మాణంలో విద్యార్థులు యువతదే కీలక పాత్ర అని చిన్న చిన్న కారణాలతో వారు జీవితాన్ని చాలించి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలించడం సరికాదన్నారు. పరీక్షల్లో ఫెయిలైనా జీవితంలో విజయం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని దేశబోయిని నర్సింహులు పిలుపునిచ్చారు.

గజ్వేల్ సబ్ స్టేషన్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ తూప్రాన్ రోడ్ సబ్ స్టేషన్ దగ్గర కేశమైన భాస్కర్ ముదిరాజ్ రాజశేఖర్ , భూపతి నరేష్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుక శ్రీనివాస్, ,పిట్ల ఆంజనేయులు,చింతశ్రీను ,అకారం సత్తయ్య ఫిషరీస్ డైరెక్టర్ , రాగులరాజు జగదేవపూర్ అధ్యక్షుడితో కలిసి ప్రారంభించారు. కేశమైన బాస్కర్ టీం గజ్వేల్ మున్సిపాలిటీలో గత 4 సంవత్సరాల నుంచి ప్రతిసంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గుండడివిజయ్, శ్రీనివాస్ గడ్డంరాజ, ప్రశాంత్ జగన్, భాస్కర్, తలారి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

కోహెడ బీఆర్ఎస్‌లో అసమ్మతి సెగ ?

హస్తంవైపు పలువురు బీఆర్ఎస్ నాయకుల మొగ్గు

నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలోని బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి సెగ రగులుతోంది. కోహెడ గ్రామశాఖ అధ్యక్షుడు బండ వెంకటస్వామి ఆధ్వర్యంలో తన అనుచరులతో కలిసి మంతనాలు జరుగుతున్నాయి. మండల పార్టీ అధ్యక్ష పదవిని వేరే సామాజిక వర్గానికి ఇవ్వడంతో అసహనానికి గురవుతున్నట్టు సమాచారం. అలాగే పార్టీలో తమకు సరైన అవకాశం రాలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే పార్టీ మారితే కాంగ్రెస్‌లోనైనా తమ పట్టు నిలబడుతుందని ముందుకెళ్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యనాయకులతో కలిసి నేడు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు ఇలాంటి పరిస్థితి ఎదురైతే బీఆర్ఎస్ ఓట్లు చీలిపోక తప్పదని పలువురు చర్చించుకుంటున్నారు.

జాతీయ స్థాయిలో కరాటే సెమినార్‌కు తరలిన సిద్దిపేట క్రీడాకారులు

నవ తెలంగాణ - సిద్దిపేట



ఈనెల 27 , 28న కేరళ రాష్ట్రంలో కొల్లం జిల్లాలో చిల్డ్రన్స్ పార్క్ లో రెండు రోజుల పాటు జాతీయ స్థాయిలో జరగనున్న కరాటే సెమినార్ కు జిల్లా నుండి క్రీడాకారులు తరలి వెళ్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్లా గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెమినార్ కు జపాన్ హంబుడోజో ఇన్స్టక్టర్ సెన్సాయి ఇనోడా హాజరవుతున్నట్లు తెలిపారు. సెమినార్‌కు తెలంగాణ ముఖ్య శిక్షకుడు, అధ్యక్షులు సెన్సాయి ఎమ్మెస్ పాషా ఆధ్వర్యంలో సీనియర్లు, జూనియర్ల బృందం పాల్గొనబోతుందని తెలిపారు. సొప్పరి ఎల్లా దాసు, విజ్జగిరి ప్రభాకర్, సిహెచ్ మల్లేశం, పొన్నబోయిన నవీన్, జూనియర్స్ విభాగంలో మెహరా మిరాజ్, జిర్రి లోకేష్, సి హెచ్ రిషిత్ పాల్గొంటున్నారని తెలిపారు.

రక్తదానం చేసి ప్రాణాలు నిలబెట్టాలి

నవ తెలంగాణ -రాయపోల్



'రక్తదానం మహాదానం అన్ని దానాలలోకెల్లా రక్తదానం చాల గొప్పది. ప్రాణాలు కోల్పోయే స్థితి నుంచి ఎంతోమంది ప్రాణాలను రక్షించవచ్చు. రక్తదానం చేసి ప్రాణ సంజీవనిగా నిలుద్దాం' అని బ్యాగరి శివ కుమార్ అన్నారు. లక్ష్మక్క పల్లి ఆర్విఎం ఆస్పత్రిలో ఎ పాజిటివ్ రక్తం అత్యవసరం ఉందని ఫోన్ ద్వారా వచ్చిన సమాచారానికి స్పందించి వెంటనే ఆస్పత్రికి వెళ్లి శివకుమార్ రక్తం దానం చేశారు. దౌల్తాబాద్ మండలం సూరం పల్లి గ్రామానికి చెందిన అల్లిమల్లి నర్సింలు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా శస్త్ర చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఎ పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలియగానే వెంటనే ఆర్విఎం ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం చిన్న ఆరెపల్లి గ్రామంలో బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేశారని ఆయన అన్నారు. దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివీద్ధి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి పనులు చూసి ప్రజలు ఆదరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండలం నాయకులు రాజిరెడ్డి, వెంకటేశ్వర శర్మ, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హత్య చేసిన నిందితుల అరెస్ట్, రిమాండ్

గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ జగదేవపూర్



జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంరెడ్డి చికెన్ సెంటర్ యజమాని మహిపాల్ రెడ్డిని కూలీలు హతమార్చిన సంగతి తెలిసిందే. కాగా బుధవారం నాడు జగదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో సి ఐ మహేందర్ రెడ్డి, ఎస్ ఐ చంద్రమోహన్ తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేది 21-04-2024 సాయంత్రం 5:30 గంటలకు స్థానిక రామ్ రెడ్డి చికెన్ షాప్ లో పనిచేసే పశ్చిమబెంగాల్ రాష్ట్రాని కి చెందిన వర్కర్లు కుర్బాన్ అలీ మొల్ల, రూబల్ (ఇద్దరు మేజర్లు) చికెన్ షాప్ కౌంటర్‌లో ఉన్న డబ్బును సొంతం చేసుకోవాలి అనే దురుద్దేశ్యంతో యజమాని అయిన బుచ్చిరెడ్డి మహిపాల్ రెడ్డిని షాప్ వెనుక గదిలోకి పిచిలి గొంతు పిసికి హత్య చేసి కౌంటర్‌లోని డబ్బుని తీసికొని పారిపోయారు. మృతుని సోదరుడు బుచ్చిరెడ్డి శ్రీపాల్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, జగదేవపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ చంద్రమోహన్ కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తును గజ్వేల్ రూరల్ సి ఐ మహేందర్ రెడ్డి కి అప్పగించారన్నారు. అదే రోజు నిందితులు ఆటో లో ప్రజ్ఞాపూర్ కి వెళ్లి అక్కడ నుండి ఆర్టిసి బస్సు లో సికింద్రాబాద్‌కు చేరుకొని అక్కడ హౌరా వెళ్ళు ఈస్ట్ కోస్ట్ ఎక్స్ప్రెస్ ట్రైన్ లో ఎక్కి పారిపోతుండగా, సిద్దిపేట సిపి అనురాధ ఆదేశానుసారం జగదేవపూర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మరియు సిబ్బంది ఒక టీమ్ గా ఏర్పడి అధునాతన సంకేతికను ఉపయోగించి ట్రైన్ లో పారిపోతున్న నిందితులను గుర్తించి రైల్వే పోలీసులకు సిసి పుటేజి లోని నిందితుల ఫోటోలను పంపగా, వారు నిందితులను తేది:23-04-2024 ఉదయం 10:30 గంటలకు విశాఖపట్టణం (వైజాగ్) రైల్వే స్టేషన్ లోపట్టుకున్నారు. విశాఖపట్టణం రైల్వే పోలీసులు నిందుతులను జగదేవపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ చంద్రమోహన్ మరియు సిబ్బంది నాగరాజు, రాకేశ్ ,సురేష్, పర్శరాములకు అప్పగించినారు. తేది 23-04-2024 రాత్రి 10:00 గంటలకు దర్యాప్తు అధికారి అయిన గజ్వేల్ రూరల్ సి ఐ మహేందర్ రెడ్డి ముందు ఎస్ ఐ చంద్రమోహన్ నిందితులను హాజరు పరచారు. వారిని విచారించగా నిందితులు పని సరిగ్గా చేయనందున మహిపాల్ రెడ్డి మందలించినట్లు అది మనసులో పెట్టుకొని మరియు కౌంటర్ లో ఉన్న డబ్బును సొంతం చేసుకోవాలి అనే దురుద్దేశ్యంతో మహిపాల్ రెడ్డి ని హత్య చేసినట్టు విచారణలో ఒప్పుకున్నారు.అదేవిధంగా వారి వద్ద నుండి సెల్ ఫోన్లను, నగదును సీజ్ చేయడం జరిగింది అన్నారు. విచారణ అనంతరం తేది 24-04-2024 నిందితులు కుర్బాన్ అలీ మొల్ల, రూబల్ లను రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కేసు ఛేదించడంలో కీలకపాత్ర వహించిన జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, సి ఐ మహేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ని గజ్వెల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి అభినందించడం జరిగిందని తెలిపారు.

పుస్తె మట్టెలు అందజేసిన రావికంటి చంద్ర శేఖర్



నవతెలంగాణ - జగదేవపూర్

జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో బుధవారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ తన సొంత ఖర్చులతో బత్తిని హైమావతి బాలయ్య గౌడ్‌ల కుమార్తె శ్వేత వివాహానికి, అలాగే కీర్తిశేషులు కంటి లక్ష్మీ బిక్షపతిల కుమార్తె ప్రవళిక వివాహానికి హాజరై పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రావి కంటి చంద్రశేఖర్ సేవలు అభినందనీయమని ఒకే రోజు ఇద్దరు పెళ్లికూతుర్లకు రెండు జతల పుస్తే మట్టెలు అందజేయడం గొప్ప విషయం అని, గ్రామంలో అందరికి అందుబాటులో ఉంటూ సమాజ సేవే లక్ష్యంగా సేవ చేస్తున్న రావికంటి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు నిండు నూరేళ్ళ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవా అని తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆర్పిపి మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ఆ ట్రస్టు ద్వారా గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయకులు స్వామి, రాచకొండ ఆంజనేయులు, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సోల్ల స్వామి, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దొడ్డి మల్లేష్, అంబేద్కర్ సంఘం నాయకులు, కర్నపట్ల రాజు, బత్తిని శ్రీనివాస్, నాగరాజు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న భక్తుల దాహార్తికి చలివేంద్రం



నవతెలంగాణ - కొమురవెల్లి

మల్లన్న భక్తుల దాహం తీర్చేందుకు ఆలయ అధికారులు గుడి ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. బుధవారం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆలూరి బాలాజీ ఆదేశాల మేరకు అధికారులు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, వెంకటాచారి, సార్ల విజయ్ కుమార్, బత్తిని నవీన్, సందీప్, సార్ల కనకయ్య, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

'పంటలు బాగా పండాలి'



నవతెలంగాణ-తొగుట

పంటలు బాగా పండాలని తాజా మాజీ ఉప సర్పంచ్ మల్లుగారి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవా రం మండలంలోని గుడికందుల గ్రామంలోని మహంకాళి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ దయతో అందరం ఆరోగ్యంగా ఉండాలని అన్నింటా మంచి జరగాలని కోరుకున్నానని తెలిపారు.

వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

మ్యాకల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన తలారి సత్తమ్మ - మల్లేష్ కూతురు వర్ష వివాహానికి జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు, మర్కుక్ మండల బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ రూ. 5వేల ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. అయన వెంట పటు చెక్కల నర్సింలు, చాకలి ఇంద్రయ్య, నర్సింలు, రమేష్ ,మహేష్, తదితరులున్నారు.

పోలీస్ తనిఖీల్లో రూ. 60 వేల నగదు సీజ్

నవతెలంగాణ - కొమురవెల్లి



రసులాబాద్ గ్రామ శివారులో వాహనాల తనిఖీల్లో రూ. 60 వేల నగదు సీజ్ చేసినట్టు కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సందర్భంగా కమిషనర్ ఆదేశాలతో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నామని బుధవారం తెల్లవారుజామున కిష్టంపేట గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి తన కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 60 వేలు తీసుకెళ్తుండడంతో వాటిని సీజ్ చేశామన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ గ్రామీణ ప్రాంత విద్యార్థులు



నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులు ప్రతిమ ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాల చదివిన విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. టేక్మాల్ మండలంలో ప్రభుత్వ కళాశాలలు మాత్రమే ఉన్నాయి ప్రైవేట్ కళాశాలలు లేకపోవడంతో విద్యార్థులు అందరూ. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ సత్తాను చాటారు. తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రథమ సంవత్సరంలో మొత్తం124 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా102 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు పి మహేశ్వరి, ఫస్ట్ ఇయర్,ఎంపీసీ470/460 మార్కులు సాధించి, స్టేట్ ఏడవ ర్యాంకుగా నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో 97 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 93 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం పర్సంటేజీ 93% వచ్చింది. పి, పావని, బైపిసి1000/942 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచింది. ఈ ఫలితాలు తనకు సంతోషాన్ని ఇచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల టేక్మాల్ లో ప్రథమ సంవత్సరంలో78 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా48 మంది విద్యార్థులు అయ్యారు. 61.53% ఉత్తీర్ణులయ్యారు ద్వితీయ సంవత్సరంలో66 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా,47 మంది విద్యార్థులు పాసయ్యారు. పర్సంటేజీ71.21% శాతం ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుభాష్ చంద్ర హర్షం వ్యక్తం చేశారు.

ఇంటర్ ఫలితాలలో గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-హవేలి ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ పరీక్ష ఫలితాలలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల జూనియర్ కళశాలలో ఇంటర్ లో 57 మంది విద్యార్థులు ఉండగా 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రజని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బైపీసీ ద్వితీయ సంవత్సరంలో అక్షయ 958, బైపీసీ ప్రథమ సంవత్సరం బబిత 436, ఎంపీహెచ్డబ్ల్యూ ద్వితీయ సంవత్సరంలో భూలీబాయి 952, ఎంపీహెచ్ డబ్ల్యూ ప్రథమ సంవత్సరంలో స్వాతి 467, ఎంఎల్ ద్వితీయ సంవత్సరంలో ఉమా 953, ఎంఎల్ ప్రథమ సంవత్సరంలో ధనలక్ష్మి 485 ప్రథమస్థానంలో ఉన్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం మైండ్స్ విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో పట్టణంలోని మాస్టర్ మైండ్స్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్, మల్లారెడ్డిలు మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో కావ్య 470 కి 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. అదేవిధంగా వర్షిత 467, సాయి అమూల్య రెడ్డి 466, వైష్ణవి 466, ఆకాష్ 466, సహస్ర 465, బైపిసి విభాగంలో కీర్తన 440కి గాను 436, తబుసుం 421, సీఈసీలో రాజేష్ 500కి 466 మార్కులు సాధించినందుకు తెలిపారు. ఇంటర్ సీనియర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో ఆయుష్ సిద్ధిక్ 1000కి 988, సమవర్షిని 988, బైపీసీలో గౌతమి 970, సీఈసీలో తబ స్సుమ్ 960 మార్కులు సాధించినట్లు తెలిపారు. జిల్లాతో పాటు, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం సంతోష ంగా ఉందన్నారు. ప్రణాళిక బద్ధంగా విద్యార్థులకు విద్యను బోధించడం, మంచి అధ్యాపకుల బోధన మూలంగానే ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. తల్లిదండ్రుల సహకారం కూడా తమకు ఉందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.



జూనియర్ ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించిన కావ్య

భవిష్యత్తులో మంచి ప్రభుత్వ ఉద్యోగం చేసి తల్లిదండ్రులకు అండగా ఉంటానని సుతారి కావ్య తెలిపారు. బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో తొగుట గ్రామానికి చెందిన సుతారి కావ్య ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో 470కిగాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. పట్టణంలోని మాస్టర్ మైండ్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతుంది. కావ్య తండ్రి దేవేందర్ ఓ ప్రైవేట్ బీడీ కంపెనీలో టేకేదారుగా పనిచేస్తున్నారు. తల్లి లావణ్య హౌస్ వైఫ్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ తమ కూతురు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో మార్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల చదివే ముఖ్యమని, వారికి మంచి విద్యను అందించడానికి కష్టపడుతున్నట్లు ఆయన తెలిపారు. తాము తొగుటలో ఉంటూ ఇద్దరు కుమారులు, కూతురు కోసం సిద్దిపేటలో రూము కిరాయి తీసుకొని చదివిస్తున్నామని తెలిపారు. తమ నమ్మకాన్ని నిలబెట్టినందుకు సంతోషంగా ఉందన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మోగించిన ఎస్ఆర్ కళాశాల





నవతెలంగాణ- దుబ్బాక: ఇంటర్మీడియట్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు.అత్యుత్తమ ఫలితాలను సాధించి తమకు మరెవరూ సాటి లేరని సత్తా చాటారు.ఈ సందర్భంగా బుధవారం ఎస్ఆర్ (శ్రీ రాఘవేంద్ర) కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ రావు వివరాలు వెల్లడించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం (సీఈసీ) విద్యార్థిని అల్ఫిషా -489 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచింది.బైపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థినీలు అలీనా అనం -432 మార్కులు,బీ.ప్రవళిక- 432 మార్కులు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం (ఎంపీసీ) లో వరలక్ష్మి- 985 మార్కులు సాధించి పట్టణ టాపర్లుగా నిలిచారన్నారు.ద్వితీయ ఇంటర్ (బైపీసీ) లో జీ.పూజ- 962 మార్కులు, ప్రథమ ఇంటర్ (ఎంపీసీ) లో ఎం.ఆనందిని -464 మార్కులు, డీ.లహరి- 463 మార్కులు, ప్రథమ ఇంటర్ (సీఈసీ) లో యాస్మిన్ తబస్సుమ్- 482 మార్కులు సాధించినట్లు చెప్పారు.తమ కళాశాల మొత్తంలో ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 60 శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 65 శాతం ఉత్తీర్ణతను సాధించిందని వెల్లడించారు.

59 శాతం ఉత్తీర్ణత సాధించిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు

- 47 ఉత్తీర్ణత సాధించిన ప్రథమ సంవత్సర విద్యార్థులు
- డి ఐ ఈ ఓ సూర్య ప్రకాష్
- ఫలితాలలో చిన్నకోడూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చివరి స్థానం

నవతెలంగాణ-సిద్దిపేట: ఇంటర్ ఫలితాలలో జనరల్, ఒకేషనల్ విభాగాలు కలుపుకొని సీనియర్ ఇంటర్ విద్యార్థులు 59.30 శాతం ఉత్తీర్ణత కాగా, జూనియర్ ఇంటర్ విద్యార్థులు 47.11 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా డిఐఈఓ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరంలో 10218 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4813 ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 9822 మందికి గాను 5825 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తీర్ణత శాతంలో బాలికలు బాలుర కంటే ముందంజలో ఉన్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో బాలురు 4814 మంది పరీక్షలు రాయగా 1609 ఉత్తీర్ణత సాధించారు, 33.42 శాతం, బాలి కలలో 5404కు గాను 3204 మంది ఉత్తీర్ణత సాధించి, 59.28 శాతంగా ఉన్నారు. ద్వితీయ సంవత్సరంలో బాలురు 4455కి గాను 2058 ఉత్తీర్ణత సాధించి, 46.19 శాతం కాగా, బాలికలు 5367కి గాను 3767 మంది ఉత్తీర్ణత సాధించి, 70.18 శాతంగా ఉన్నారు. ఉత్తీర్ణతలో బాలికలదే హవా కొనసాగింది. రాష్ట్రస్థాయిలో జనరల్ విభాగంలో మొదటి సంవత్సరం ఫలితాలలో జిల్లా 29వ స్థానంలో నిలువగా, ద్వితీయ సంవత్సరంలో 28వ స్థానంలో నిలిచింది. ఒకేషనల్ విభాగంలో మొదటి సంవత్సరం ఫలితాలలో 33వ స్థానంలో నిలువగా, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 32వ స్థానంలో నిలిచింది. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర ఫలితాలలో కోహెడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 115 మంది విద్యార్థులకు గాను 71 మంది ఉత్తీర్ణత సాధించి 61.74 శాతంతో ప్రథమ స్థానంలో నిలువగా, చిన్నకోడూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 53కి గాను ఒక్కరు మాత్రమే ఉతీర్ణత సాధించి 1.89 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో నంగునూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 70కిగాను 62 మంది ఉత్తీర్ణత సాధించి 88.57 శాతంతో మొదటి స్థానంలో నిలువగా, చిన్నకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల 96 కి గాను 8 మంది ఉత్తీర్ణత సాధించి 8.33 శాతంతో చివరి స్థానంలో నిలిచారు.

ఇంటర్ పరీక్షల్లో 91 శాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ-నంగునూరు

ఇంటర్ పరీక్షల్లో 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కిషన్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 67 మంది పరీక్షలకు హాజరు కాగా 61మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సర విద్యార్థులు 61 మంది పరీక్షకు హాజరు కాగా 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్లో 65.5శాతం, సెకండ్ ఇయర్ లో 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ అభినందించారు.ఆదే విధంగా అక్కెనపల్లి తెలంగాణ మాడల్ స్కూల్లో ఫస్ట్ ఇయర్లో 84 మందికి గాను 74 మంది ఉత్తీర్ణత సాధించి 84 శాతంగా నిలిచారు.సెకండ్ ఇయర్ లో 73 మందికి గాను 72 మంది ఉత్తీర్ణత సాధించి 99 శాతంగా నిలిచారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్ అభినందనలు తెలియజేశారు.

ప్రతిమ ఒకేషనల్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-సిద్దిపేట: నేడు వెలువడిన ఫలితాలలో స్థానిక సిద్దిపేటలోని ప్రతిమ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సరంలో ఎం పి హెచ్ డబ్ల్యు విభాగంలో దేవర శ్రావణికి 476, ఎం ఎల్ టి లో ఆకోజు రాహుల్ 407 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కోటగిరి ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరంలో ఎం పి హెచ్ డబ్ల్యు విభాగంలో చింతల పూజ 931, ఎం ఎల్ టి విభాగంలో వల్లెపు శృతి 849, ఈ టి విభాగంలో దుంపటి సంతోష్ 859 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన, అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఇంటర్మీడియట్లో ప్రశాంత్ ఒకేషనల్ కళాశాల విద్యార్థుల హవా





వతెలంగాణ-జోగిపేట: ఇంటర్మీడియట్ ఫలితాల్లో జోగిపేటలోని ప్రశాంత్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు హవా సృష్టించారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో చక్కటి ప్రతిభ కనబరిచారు. ఎంపిహెచ్ డబ్ల్యు -1 లో సిద్రాత్ ముంతహ 468/500, ఎస్. శిరీష 450/500, ఎం ఎల్ టి -1 లో పి. హారిక 468/500 మార్కులు, వై. ప్రభాకర్ 453/500, పిటి -1లో ఈ. నిచయ్ 448/500, సిహెచ్. మధుకర్ 376/500 మార్కులు సాధించారు. ఎం ఆర్ హెచ్ డబ్ల్యు -2 గ్రూపులో కళాశాల చెందిన బి. నికిత 934/1000, బి.నవనీత 918/1000, ఎం ఎల్ టి-2 గ్రూపులో ఎం. భానుప్రియ 943/1000, సిహెచ్.సాయి సుధా 928/1000 మార్కులు సాధించినట్లు కళాశాల కరెస్పాండెంట్ ఆర్. ప్రభాకర్ గౌడ్, కళాశాల ప్రిన్సిపల్ డి.యాదులు పేర్కొన్నారు. కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

న్యూ జనరేషన్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-సిద్దిపేట: ఇంటర్ ఫలితాలలో పట్టణంలోని న్యూ జనరేషన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మురళి మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో దీప్తిక ఎమ్ ఎల్ టి విభాగంలో 479/500, ప్రణయ ఎం పి హెచ్ డబ్ల్యు (ఎఫ్) లో 474/500, గాయత్రి సి ఎస్ లో 451/500, సాయి కిరణ్ ఈటీలో 477/500, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ లో సుస్మిత ఎం పి హెచ్ డబ్ల్యు 948/1000, నమిత ఎమ్ ఎల్ టి లో 941/1000, బీరప్ప ఈ టీలో 899/1000, సుష్మ సిఎస్ లో 961/1000 అత్యుత్తమ మార్పులను సాధించినట్లు తెలిపారు. ప్రణాళికబద్ధమైన విద్యాబోధన, మంచి అధ్యాపకులచే బోధన, తల్లిదండ్రుల సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు.

ఇంటర్లో విశ్వతేజకు రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు



నవతెలంగాణ-గజ్వేల్

బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో గజ్వేల్లోని స్థానిక విశ్వతేజ జూనియర్ కళాశాల రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకుతో పాటు ఉత్తమ ఫలితాలను సాధించినందుకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో కళాశాల టాపర్గా బి.శివాని 985/1000, కె.హాసిని 983/1000, ఎస్.అక్షయ 982/1000 బైపీసీ విభాగంలో పి.రిషిత 973/1000,కె.ప్రవళిక 971/1000, ఎం.ప్రణవి 942/1000, సీఈసీ విభాగంలో హెచ్.హన్సిక 966/1000, డి. పూజ 953/1000, బి.అంజలి 936/1000 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో సీ.హెచ్.వాత్సల్య 467/470 రాష్ట్రస్థాయి ద్వితీయ ర్యాంకు సాధించినట్లు ఆయన తెలిపారు. ఎం.ధనుష్క 464/470,ఎం.తనుష్వి 461/470,జి.చాతుర్య 461/470, బైపిసి విభాగంలో కె.నాగశ్రీ 433/440, జి.అశ్విని 418/470, సాయి మేఘన 411/470 ,సీఈసీ విభాగంలో పూజా చౌదరి 470/500, అయేషా 466/500, బి.వినయ్ 452/500 మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజు, కరస్పాండెంట్ శౌరయ్య అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

- విద్యార్థినిలను అభినందించిన అధ్యాపక బృందం





నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఇంటర్మీడియట్ ఫలితాలలో హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు మెరుగైన ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఐలేని నందిని ప్రియ బి పి సి సెకండ్ ఇయర్ 978, విలాసాగరం కావ్య 973లో మార్కులతో కళాశాల ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఐశ్వర్య బి పీ సి సెకండ్ ఇయర్ లో 958, అభినయ 909 మార్కులతో సెకండ్ ర్యాంక్ సాధించారు. హెచ్ ఈ సి సెకండ్ ఇయర్ లో దొంతర వేణి హరిప్రియ 884 ఫస్ట్ ర్యాంక్, సీఈ సి సెకండ్ ఇయర్లో ఎం లహరిక 862 సెకండ్ ర్యాంక్, కీర్తన 844 మార్కులతో సెకండ్ ర్యాంకు సాధించింది. ఎంపీసీలో ఫస్ట్ ఇయర్ శ్రీ నిత్య 461 , సావుల శ్రీజ 455 ఫస్ట్ ర్యాంక్ సాధించారు. సిఈసి అర్చన 451 ఫస్ట్ ర్యాంక్, బిపిసి ఫస్ట్ ఇయర్ గీకురు మౌనిక 395 ఫస్ట్ ర్యాంక్, బొమ్మగాని అక్షయ 455 మార్కులతో సెకండ్ ర్యాంక్ సాధించారు. విద్యార్థులను అభినందించిన అధ్యాపక బృందం ప్రభుత్వ బాలికల కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపల్ డి రవీందర్ , అధ్యాపక బృందం అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలతో పాటు నాగసముద్రాల గ్రామంలోని మోడల్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు బుధవారం విడుదలైన ఫలితాలలో మంచి మార్కులతో ప్రభంజనం సృష్టించారు. గురుకుల పాఠశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జె.సురేష్ 923 మార్కులు, ఇ.రాజ్‌కుమార్ 916, బి.యశ్వంత్ 890, బైపీసీలో ఎల్.ధామునాయక్ 970, బి. అరవింద్ 916, కె.అభిలాష్ 904, మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎస్.తిరుపతి 444, కె.ధినేష్ 437, కె.సాయితేజ 431, బైపీసీలో ఎం.విగ్నేష్ 415, బి. నితిన్ కుమార్ 378, ఎం. అరవింద్ 377 మార్కులు సాధించడంతో పాటు వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.చలపతి తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని మోర నక్షత్ర 962 మార్కులు సాధించింది. అలాగే మోడల్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు 60 శాతం, ద్వితీయ సంవత్సరం 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కోట నరేందర్‌రెడ్డి తెలిపారు.

వాగ్దేవి కళాశాల విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-దుబ్బాక: ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని వాగ్దేవి కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.అత్యుత్తమ మార్కులు సాధించి ఔరా అనిపించారు.బుధవారం దుబ్బాకలో వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఇంటర్ ప్రథమ సంవత్సర (ఎంపీసీ) విద్యార్థిని రాయిని వంశిక - 464 మార్కులు సాధించి 3 వ స్టేట్ టాపర్ గా నిలిచిందన్నారు.ప్రథమ సంవత్సర విద్యార్థులు ఎల్.ప్రవళిక (బైపీసీ) - 421 ,ఎల్.కౌశిక్ (సీఈసీ) -436, ఈ.రమ్య - ఎంపీహెచ్ డబ్ల్యూ (ఎఫ్)- 448, కే.రమ్య (ఎంఎల్ టీ)- 422 శివకుమార్ (ఈటీ) -373,ఏ.సరిత (ఎల్ఎం అండ్ డీటీ)- 421, అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులు డీ.రోహిత్ కుమార్ (ఎంపీసీ) -965 ,సీహెచ్.మానస (బైపీసీ)- 975 ,ఏ.లిఖిత (సీఈసీ)-876 మార్కుల్ని సాధించినట్లు వివరించారు.తమ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులు 400 మార్కులకు పైచిలుకు 27 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 900 మార్కులకులకు పైగా 12 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి అత్యుత్తమ ఫలితాలు సాధించిన గురుకృప విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట: ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి గురుకృప విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శర్మ, రవిలు మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ 466/470 మార్కులను వై.అమూల్య, ఏ.మహా శ్రీ , సిహెచ్ .మణికంఠ, బి. వినయ్, ఎం. శివ సాయి, బైపిసిలో 432/440 జైనాబ్ ఫాతిమా, సిఇసి లో 476/500 సిహెచ్. ఆశ్రిత, ఎం ఇ సిలో 488/500 జె. నందిని సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను ఎంపీసీలో 988 ఏ. దివిత, బైపిసిలో 981 సుమయ ఫాతిమా, సిఈసిలో 952 ఎస్. శరణ్యలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం పట్ల కళాశాల యజమాన్యం, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

ఇంటర్లో సత్తా చాటిన రాయల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు





నవతెలంగాణ-సంగారెడ్డి:

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలతో సంగారెడ్డి చెందిన రాయల్ జూనియర్ కళాశాల మరోసారి విజయదుందుని మోగించిందని కళాశాల ప్రిన్సిపాల్ కృపానిధి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఫలితాల్లో అయిన మాకు మేమే మేటి మాకు ఎవరు లేరు పోటీ అన్న విధంగా విజయ పరంపర విద్యార్థులు కొనసాగించాలని తెలిపారు. వివిధ విభాగాలలో విజయం సాంద్రించిన విద్యార్థులకు అభినందనలు తెలియ జేశారు. మును ముందు మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఈ విజయ పరంపరకు అహర్నిశలు శ్రమించిన అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ద్వితీయ సంవ త్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో మెహరీన్ సుల్తానా 993/1000 మందూరాలతో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేస్తుందన్నారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగములో 465/470 మార్కులతో కే. మహేందర్, 463/470 మారురాలలో సంహిత ముందు నిలిచారు. బైపిసి విభాగానికిగాను మురసారా, మొరస, షోహేబా లకు 437/440 మార్కులతో రాష్ట్ర స్మాయిలో ద్వితీయ స్మానాన్ని సాధించారు. 436/440 మార్కులలో బైపిసి విభాగంలోగాను యం. శ్రీవిష్ణుప్రియ సొంతం చేసుకుంది. సిఇసి ప్రథమ సంవత్సరానికిగాను 445/500 మరులతో జే.జ్యోతి, ఎంఈసి ద్వితీయ సంవత్సరానికిగాను పి.సాత్విక 931/1000 మార్కులు సాధించి కళాశాలను ప్రగతి పథంలో నడిపించారు.

గీతాంజలి కళాశాల ఫలితాల్లో ప్రతిభ



నవతెలంగాణ-గజ్వేల్

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్ష ఫలితాలలో గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి మార్కులతో కళాశాలకు మంచి గుర్తింపు తేవడం పట్ల కళాశాల కరస్పాండెంట్ వి మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అధ్యాపకులు వారిని అభినందించారు. దీనికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, అధ్యాపకులు అందరికీ కళాశాల యజమాన్యం అభినందనలు తెలిపారు. ఎంపీసీ-1 బి. సాత్విక 468/470. 2) సమ్రీన్ తబస్సుమ్ జహీరుద్దీన్ 466/470. సుహానా , 460/470 పి.జోష్న శివలింగం గౌడ్ 464/470, ఎంపీసీ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో బి. రోశిన్ని, 428/440 టీ. లాస్య, 427/440 . సి ఈ సి ఫస్టియర్ ఫలితాలలో ముస్కాన్, 479/500 ఎండి. సహబాష్ , 471/ 500 సయ్యద్ ఇమ్రాన్ 461/500. తదితరులు మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో ప్రతిభ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-సిద్దిపేట

ఇంటర్ ఫలితాలలో పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ప్రభాకర్, రత్నాకర్, బాలకిషన్ లు మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో తన్మయి 987, బైపీసీ విభాగంలో తమన్నా 981, ఎం ఇ సి విభాగంలో ఇర్ఫాన్ 967, సిఇసి విభాగంలో సమీర నాజ్ 968 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా జూనియర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 470కి 466 మార్కులు హర్షిత, శ్రీ చందన, సాయి బాలాజీ, ధనుష్ లో సాధించినట్లు తెలిపారు. బైపిసి విభాగంలో 440కి 436 మార్కులను మరియమ్, సిసివి భాగంలో 500కి 475 మార్కులు మేఘన సాధించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన, అనుభవజ్ఞులైన అధ్యాపకుల విద్యా బోధన, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో సుతారి కావ్యకు ప్రథమ స్థానం



నవతెలంగాణ-తొగుట: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో సుతారి కావ్య ప్రథమ స్థానం సాధించింది. బుధ వారం మండల కేంద్రము తొగుటకు చెందిన సుతారి లావణ్య దేవేందర్ కూతురు సుతారి కావ్య సిద్ది పేట మాస్టర్ మైండ్ కళాశాలలో విద్యను అభ్య సిస్తుంది. ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం వెలువడిన ఫలితాలలో 470 మార్కులకుగాను 468 మార్కులతో విజయం సాధించింది. రాష్ట్ర స్థాయిలో కావ్య ప్రథమ ర్యాంకు సాధించినందుకు తల్లిదండ్రులు, గ్రామ స్థులు,బీడీ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

మోడల్ స్కూల్లో 71 శాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మోడల్ స్కూల్లో ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో 71శాతం ఉత్తీర్ణత సాధించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వన్నీసా తెలిపారు. సెకండ్ ఇయర్లో బి. గీత ఎంపీసీ విభాగంలో 974 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలిచినట్లు తెలిపారు. ఎంపీసీలో ఎం ప్రకాష్ కు 949 మార్కులతో ద్వితీయ, నీల్ల ప్రవళి క 930 మార్కులతో తృతీయ స్థానం నిలిచిందన్నారు. అలాగే ఫస్ట్ ఇయ ర్ ఫలితాల్లో 63 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఎర్ర నికిత ఎంపీసీలో 432 మార్కులతో ప్రథమ స్థానం, బైపీసీలో 415 మార్కులు సాధించిన అర్చన ద్వితీయ స్థానం, జయశ్రీ అనే విద్యార్థిని ఎంఈసీ లో 364 మార్కులు సాధించి తృతీయ స్థానంలో ఉందని తెలిపారు.

జోగిపేట ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-జోగిపేట: అందోల్ మండలంలోని ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం వెలువడిన ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్లో 54 మందికిగాను పది మంది, సెకండ్ ఇయర్ లో 31 మందికి గాను 18 మంది పాస్ అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశం తెలిపారు. అందోలు గురుకుల పాఠశాలలో సెకండియర్ లో 76%, ఫస్ట్ ఇయర్లో 72% ఉత్తీర్ణ సాధించినట్లు ప్రిన్సిపాల్ సాయి లత తెలిపారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 49 శాతం, మొదటి సంవత్సరంలో 18 శాతం విద్యార్థులు పాస్ అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రజిత తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో దినేష్ 821, మొదటి సంవత్సరంలో హారిక 420 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో రమ్య 928/1000, బైపీసీలో ఝాన్సీ 936/1000, మొదటి సంవత్సరంలో ఎంపీసీలో రక్షిత 452, బైపీసీలో మధులత 409 మార్కులు సాధించారు. అక్షనిపల్లి మోడల్ స్కూల్లో ద్వితీయ సంవత్సరంలో సంజయ్ కుమార్ 927, నాగలక్ష్మి 916, అంజలి 911 మార్కులు సాధించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 49 శాతం, మొదటి సంవత్సరంలో 18 శాతం విద్యార్థులు పాస్ అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రజిత తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో దినేష్ 821, మొదటి సంవత్సరంలో హారిక 420 మార్కులు సాధించారు.

జూనియర్ కళాశాలలో 33 శాతం ఉత్తీర్ణత

- ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు



నవతెలంగాణ-వెల్దుర్తి

శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియ ర్ కళాశాలలో ద్వితీయ సంవత్స ంలో 33 శాతం ఉత్తీర్ణత సాదిం చారని పిప్రిన్సిపల్ బి.శ్రీనివాసు లు తెలిపారు. మొదటి స్థానంలో బైపిసి గ్రూపు విద్యార్థిని వైష్ణవి నిలిచారు. సీఈసి గ్రూపు విద్యార్థి మహిమ రెండో స్థానం ర్యాంకు సాధించారు. గౌతమి బైపిసి మూడో ర్యాంకు సాధించారు. మొత్తం సెకండ్ ఇయర్ విద్యార్థి విద్యార్థుల్లో 33% మాత్రమే పాస్ అయ్యారని తెలిపారు. ప్రథమ సంవత్సరం టాపర్ గా సాత్విక ఎంపీసీ మొదటి ర్యాంకును సాధించారు. ఆర్ అరుణ్ కుమార్ రెండో ర్యాంకును సాధించారు. ఎం సాయి శ్రీ సీఈసీ గ్రూపులో థర్డ్ ర్యాంక్ సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 15% వచ్చాయని తెలిపారు.

జడ్చెరువు తాండావాసి స్టేట్ ఫోర్త్ ర్యాంకు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని జెడ్చెరువు తండాకు చెందిన మాలోతు అలేఖ్య ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ స్టేట్ 4వ ర్యాంక్ సాధించారు. సంగారెడ్డి జిల్లా చిట్కుల్ గురుకుల కళాశాలలో చదివి నాల్గవ ర్యాంకు సాధించడంతో తాండవాసులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.